వీలేకరులు కావలెను
తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా వేలుబడుతున్న
ప్రజా స్వేచ్ఛ
PRAJA SWECHA
రాజకీయ, సామాజిక, సంస్కృతిక, మాసపత్రిక
తెలుగు మాసపత్రిక నందు పనిచేయుటకు
జర్నలిజంపై ఆసక్తి కలిగిన ప్రతి మండలం నుండి విలేఖరులు కావలెను
ఆసక్తి గలవారు సంప్రదించండి
+91 9381910611 , 7989289492



www.prajaswecha.com

# ప్రజా స్వేచ్ఛ

PRAJA SWECHA

రాజకీయ, సామాజిక, సంస్కృతిక, మాసపత్రిక





హైదరాబాద్ | సంచిక : 53 | సంపుటి : 2 | ఎడిటర్ : తరిగొప్పుల లక్ష్మి మహేందర్ ప్రజాపతి | సెప్టెంబర్ 2025 | పేజీలు : 08 | వెల : రూ 10/-




వీలేకరులు కావలెను
తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా వెలుబడుతున్న
ప్రజా స్వేచ్ఛ
PRAJA SWECHA
రాజకీయ, సామాజిక, సంస్కృతిక, మాసపత్రిక
తెలుగు మాసపత్రిక నందు పనిచేయుటకు
జర్నలిజంపై ఆసక్తి కలిగిన ప్రతి మండలం నుండి విలేఖరులు కావలెను
ఆసక్తి గలవారు సంప్రదించండి
+91 9381910611 , 7989289492

www.prajaswecha.com

# ప్రజా స్వేచ్ఛ

PRAJA SWECHA

రాజకీయ, సామాజిక, సంస్కృతిక, మాసపత్రిక



హైదరాబాద్ | సంచిక : 53 | సంపుటి : 2 | ఎడిటర్ : తరిగొప్పుల లక్ష్మి మహేందర్ ప్రజాపతి | సెప్టెంబర్ 2025 | పేజీలు : 08 | వెల : రూ 10/-

## నేటినుంచి బతుకమ్మ సంబరాలు

- తెలంగాణ పల్లెల్లో సందడేసందడి
- రేపటి నుంచి దసరా శరన్నవరాత్రులు



**నిజామాబాద్, – ప్రజా స్వేచ్ఛ**

మానవుడి జీవితంతో ముడిపడి ఉన్న ప్రతి వస్తువును ఆరాధనగా చూసి ప్రేమించి పూజించడం మన వారసత్వానికి నిదర్శనం. అందుకే ఆకాశం,నీరు,గాలి, నిప్పు, భూమిలనుపంచభూతాలుగా పూజిస్తున్నాం. మనజీవన విధానం అంతా కూడా ప్రకృతితో మమేకమై ఉంది. ప్రకృతి ఆరాధన అన్నది భారతీయ సంస్కృతితో పెనవేసుకుని ఉంది. పుట్టలను,చెట్లను, పూలను పూజించే గొప్పతనం మనది. దేవీ నవరాత్రులు, బతుకమ్మ పండగలు ఈ కోవలోకే వస్తాయి. ప్రకృతిని పూజించే మహత్తరమైన వేదికలు ఇవి. ఆదివారం నుంచి బతుకమ్మ -మిగతా 3 లో




## మోడీకి ట్రంప్ రిటర్న్ గిఫ్ట్

- వీసా ధరలు విపరీతంగా పెంపు
- కాంగ్రెస్ అధ్యక్షుడు ఖర్గే ఎద్దేవా

**న్యూఢిల్లీ,-**

హెచ్ -1 బి వీసా దరఖాస్తుల వార్షిక రుసుము లక్ష డాలర్లకు విధించాలనే అమెరికా నిర్ణయాన్ని కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే తీవ్రంగా విమర్శించారు. ఇది మోడీ ఇటీవల జరుపుకున్న పుట్టినరోజు సందర్భంగా ట్రంప్ ఇచ్చిన రిటర్న్ గిఫ్ట్ అని ఖర్గే అభివర్ణించారు. 'మీరందుకున్న రిటర్న్ గిఫ్ట్‌లతో భారతీయులు బాధపడుతున్నారు. మీ అబ్కి బార్ ట్రంప్ సర్కార్ ప్రభుత్వం నుండి ట్రంప్ ఇచ్చిన రిటర్న్ గిఫ్ట్. హెచ్ 1- బి వీసా లక్ష డాలర్ల పెంపు వల్ల భారతీయ టెక్ కార్మికులను తీవ్రంగా దెబ్బతీసింది. అమెరికాలో -మిగతా 3 లో



## నేడు సూర్యగ్రహణం

భారత్‌లో కనిపించని ప్రభావం

**హైదరాబాద్,-- ప్రజా స్వేచ్ఛ**

సూర్యగ్రహణాలు ఎల్లప్పుడూ అమావాస్య రోజులలోనే సంభవిస్తాయి, కానీ ఈసారి అది సర్వ పిత్రు అమావాస్య నాడు సంభవిస్తుంది. జ్యోతిషశాస్త్రం ప్రకారం, సూర్యగ్రహణానికి 12 గంటల ముందు సూతక కాలం ప్రారంభమవుతుంది. ఈ సంవత్సరం రెండవ మరియు చివరి సూర్యగ్రహణం సెప్టెంబర్ 21 ఆదివారం నాడు సంభవిస్తుంది. ఇది పాక్షిక సూర్యగ్రహణం, గ్రహణానికి కొద్దిసేపటి ముందు సూతక కాలం ప్రారంభమవుతుంది. సూతక కాలంలో ఎటువంటి -మిగతా 3 లో

# విదేశాలపై ఆధారపడడమే పెద్ద తప్పు


అదే మనకు అతిపెద్ద శత్రువు

- విదేశాలపై ఎంతగా ఆధారపడితే అంతగా విఫలం అవుతాం
- ట్రంప్ వీసా ఛార్జీలపై ప్రధాని మోడీ పరోక్ష హెచ్చరిక




**గాంధీనగర్ – ప్రజా స్వేచ్ఛ**

: హెచ్ 1బీ వీసాలపై అమెరికా అధ్యక్షుడు లక్ష డాలర్ల దరఖాస్తు రుసుము విధించటంపై భారత ప్రధాని నరేంద్ర మోదీ స్పందించారు. ఈ మేరకు శనివారం ట్రంప్ నిర్ణయంపై కీలక వ్యాఖ్యలు చేశారు. విదేశాలపై ఆధారపడటమే అన్నింటికన్నా పెద్ద శత్రువని మోదీ పేర్కొన్నారు. విదేశాలపై ఆధారపడొద్దని తాను ఎప్పటినుంచో చెబుతున్నానన్నారు. ఈ సందర్భంగా మోదీ మాట్లాడుతూ.. 'మనమంతా కలిసి ఆ శత్రువును జయించాల్సిన అవసరం ఉంది. విదేశాలపై మనం ఎంతగా ఆధారపడితే మన దేశం అంతలా విఫలం అవుతుంది. మనమంతా కలిసి భారత్‌ను ప్రపంచంలోనే బలమైన -మిగతా 3 లో



## రేవంత్‌కు కిషన్ రెడ్డి ఫోబియా పట్టుకుంది

- ఓట్ల చోరీకి..బోగస్ ఓట్లకు తేడా తెలియదు
- శ్యామ్ పిట్రోడా డైరెక్షన్ వల్లే ఈ సమస్య
- రాహుల్ తీరుపై మండిపడ్డ రామచంద్రరావు

**హైదరాబాద్, – ప్రజా స్వేచ్ఛ**

రేవంత్ రెడ్డికి కిషన్ రెడ్డి ఫోబియా పట్టుకుందని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రామ చందర్ రావు మండిపడ్డారు. రాష్ట్ర ప్రభుత్వం చేయాల్సిన పనులు చేయకుండా ప్రతి విషయంలో కేంద్రపై నెపం వేస్తోందన్నారు. అధికారుల కొరతతో పాలనలో శూన్యత నెలకొంది. గ్రూప్ వన్ సమస్యతో సెలెక్ట్ అయినవారూ, కాలేని వారూ బాధపడుతున్నారని అన్నారు. రాష్ట్ర రాజకీయాలు, -మిగతా 3 లో


## ఉగ్రవాద కుట్ర భగ్నం

- జమ్ముకశ్మీర్‌లో చైనా గ్రెనేడ్ల స్వాధీనం..



**శ్రీనగర్:-**

జమ్ముకశ్మీర్‌లో ఉగ్రవాద కుట్రను భద్రతా దళాలు భగ్నం చేశాయి. చైనా గ్రెనేడ్లతోపాటు పలు ఆయుధాలను స్వాధీనం చేసుకున్నారు. పూంచ్ సెక్టార్‌లోని ఒక చోట ఆయుధాలున్నట్లు నిఘా సమాచారం అందింది. దీంతో భద్రతా దళాలు సెర్చ్ ఆపరేషన్ చేపట్టారు. 20 చైనా హ్యాండ్ గ్రెనేడ్‌లతో సహా పలు ఆయుధాలను స్వాధీనం చేసుకున్నారు. ఉగ్రవాద కార్యకలాపాల కోసం తరలించేందుకు వాటిని అక్కడ దాచినట్లు భద్రతా సిబ్బంది అనుమానం వ్యక్తం చేశారు. సకాలంలో వీటిని గుర్తించి స్వాధీనం చేసుకోవడంతో ఉగ్రవాద కుట్రను భగ్నం చేసినట్లు అధికారులు తెలిపారు.కాగా, కశ్మీర్‌లోని ఏడు జిల్లాలైన శ్రీనగర్, బారాముల్లా, అనంత్‌నాగ్, కుప్వారా, హంద్వారా, -మిగతా 3 లో



## దేశానికి బలహీనమైన ప్రధాని ఉన్నడు

- హెచ్1బీ వీసాల జారీకి లక్ష అమెరికన్ డాలర్ల ఫీజు
- ట్రంప్ నిర్ణయంతో కోట్ల మంది భారత యువతకు నష్టం
- దీనిపై కూడా ప్రధాని మోదీ మౌనంగా ఉంటున్నారు
- రాహుల్‌గాంధీ కాంగ్రెస్ పార్టీ అగ్రనేత

**న్యూఢిల్లీ,**

కాంగ్రెస్ పార్టీ అగ్రనేత , లోక్‌సభ లో ప్రతిపక్ష నాయకుడు రాహుల్‌గాంధీ .. ప్రధాని నరేంద్ర మోదీ పై మరోసారి విమర్శలు గుప్పించారు. దేశం ఒక బలహీనమైన ప్రధానిని కలిగి ఉన్నదని విమర్శించారు. ఈ మేరకు తన సోషల్ మీడియా అకౌంట్ ఎక్స్‌లో ఒక పోస్టు పెట్టారు.'ఐ రిపీట్, ఇండియా హాజ్ ఎ వీక్ పీఎం' అని ఆ పోస్టులో పేర్కొన్నారు. 2017లో కూడా హెచ్1బీ వీసా అంశాన్ని అప్పటి అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ముందు ప్రధాని ప్రస్తావించకపోవడాన్ని రాహుల్ తప్పుపట్టారు. 'ఇండియా హాజ్ ఎ వీక్ పీఎం' అని అప్పట్లో పోస్టు పెట్టారు. తాజాగా హెచ్1బీ వీసాలకు ఒక లక్ష డాలర్ల (సుమారుగా రూ.88.80 లక్షలు) ఫీజు -మిగతా 3 లో


# కోటిమంది మహిళలను కోటీశ్వరులను చేస్తాం

అందుకోసం వివిధ పథకాలు అమలు చేస్తున్నాం

- ఆర్టీసీ బస్సులో ఉచిత ప్రయాణంతో భరోసా
- వడ్డీ వ్యాపారుల వద్దకు వెళ్లే దుస్థితి లేదు
- మహిళాశక్తి కార్యక్రమంలో డిప్యూటి సీఎం భట్టి

**హైదరాబాద్,– ప్రజా స్వేచ్ఛ**

మహిళలను కోటీశ్వరులను చేసేవిధంగా ప్రభుత్వ కార్యక్రమాలు ఉన్నాయని తెలంగాణ డిప్యూటి సిఎం భట్టివిక్రమార్క తెలిపారు. మహిళలు కోసం ఉచిత బస్సు సౌకర్యం కల్పించామన్నారు. హైదరాబాద్ లో ఇందిరా మహిళా శక్తి కార్యక్రమంలో భట్టి విక్రమార్క హాజరయ్యారు. హైదరాబాద్‌లోని యూసుఫ్‌గూడ కోట్ల విజయభాస్కర్ రెడ్డి స్టేడియంలో జరిగిన ఇందిరా మహిళా శక్తి కార్యక్రమంలోమంత్రులు సీతక్క, వివేక్, పొన్నం ప్రభాకర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఐదేళ్లలో కోటిమంది మహిళలను కోటీశ్వరులను చేయడం తమ లక్ష్యమని, మహిళలను -మిగతా 3 లో




## చీఫ్ జస్టిస్‌తో సీఎం రేవంత్ భేటీ

- కోర్టు భవనాలు, మౌళిక వసతులపై చర్చ


**హైదరాబాద్, -- ప్రజా స్వేచ్ఛ**

తెలంగాణ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి అపరేష్ కుమార్ సింగ్ తో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి భేటీ అయ్యారు. ఎసిఆర్ హెచ్‌ఆర్‌డిలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె రామకృష్ణారావు, సిఎం ప్రిన్సిపల్ సెక్రటరీ వి శేషాద్రి, లా సెక్రటరీ పాపి రెడ్డి, జస్టిస్ పి. సామ్ కోశి, జస్టిస్ అభినంద్ కుమార్ షావిలి, ఇతర ఉన్నతాధికారులు. రాష్ట్రంలో న్యాయవ్యవస్థకు -మిగతా 3 లో



## కాంగ్రెస్‌లోకి వెళ్లే ఆలోచన లేదు

- కొత్త పార్టీపైనా ఇప్పుడే నిర్ణయం తీసుకోలే
- ఇరిగేషన్‌పై గతంలోనే కేటీఆర్‌ను హెచ్చరించా
- ఆల్మట్టిపై సీఎం పెదవి విప్పాల్సిందే
- రాజకీయాల్లో తొక్కుకుంటూ ముందుకు పోవాల్సిందే
- మీడియా సమావేశంలో జాగృతి అధ్యక్షురాలు కవిత




**హైదరాబాద్, ప్రజా స్వేచ్ఛ**

సుప్రీం కోర్టు స్టే ఉన్నప్పటికీ ఆల్మట్టి ఆనకట్ట ఎత్తు పెంచేందుకు కర్ణాటక సిద్ధమైందని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత తెలిపారు. ఆల్మట్టిపై రాష్ట్ర ప్రభుత్వం వెంటనే సుప్రీంకోర్టుకు వెళ్లాలని అన్నారు. ఈ సందర్భంగా కవిత మీడియాతో మాట్లాడుతూ..ప్రభుత్వం వెళ్లకుంటే జాగృతి తరపున సుప్రీంకోర్టును ఆశ్రయిస్తానని, మహారాష్ట్ర ఇప్పటికే స్పందించి కోర్టును ఆశ్రయిస్తామని ప్రకటించిందని తెలియజేశారు. ఆల్మట్టి ఎత్తు పెంచితే -మిగతా 3 లో

# అమెరికాకు వచ్చేయండి..

**-ఉద్యోగుల అమెజాన్, మైక్రోసాఫ్ట్ కంపెనీల ఆదేశాలు**




**వాషింగ్టన్ : - ప్రజా స్వేచ్ఛ**
అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ 'అమెరికా ఫస్ట్' విధానాల్లో భాగంగా.. హెచ్ 1 బి వీసా దరఖాస్తులపై రుసుమును లక్ష డాలర్లకు అమాంతం పెంచేశారు. దీంతో అమెజాన్, మైక్రోసాఫ్ట్ కంపెనీలు.. అమెరికా వెలుపల ఉన్న తమ ఉద్యోగుల్ని (సెప్టెంబర్ 21) అమెరికాకు తిరిగి వచ్చేయండి అని కీలక ఆదేశాలు జారీ చేసినట్లు తాజాగా రాయిటర్స్ న్యూస్ వెల్లడించింది. అమెజాన్ హెచ్ 1- బి, హెచ్ -4 వీసాదారులు సెప్టెంబర్ 21లోగా అమెరికాకు తిరిగి రావాలని తమ ఉద్యోగులకు మెయిల్ ద్వారా తెలిపింది. అలాగే మైక్రోసాఫ్ట్, జెపి మోర్గాన్ వంటి సాఫ్ట్‌వేర్ కంపెనీలు కూడా అమెజాన్ బాటే పట్టాయి. ఈ కంపెనీలు కూడా హెచ్ 1-బి, హెచ్ -4 వీసాదారులను గడువు ముగిసేలోపే (సెప్టెంబర్ 21లోపు) ఆలస్యం చేయకుండా అమెరికాకు తిరిగి వచ్చేయాలని చెప్పినట్లు రాయిటర్స్ న్యూస్ తెలిపింది. కాగా, అమెరికా అధ్యక్షుడిగా ట్రంప్ బాధ్యతలు చేపట్టినప్పటినుంచే.. అమెరికా ఫస్ట్ అనే నినాదంతో.. విదేశీ వలసదారులకు చెక్‌పెట్టే ప్రయత్నం చేశారు. అమెరికా పౌరులకు అధిక ప్రాధాన్యతనిస్తూ.. వలసదారులను అమెరికా నుంచి పంపించేలా వలస విధానాలను చేపట్టారు. అందులో భాగంగానే హెచ్-1 బి వీసాను లక్ష డాలర్లకు పెంచేశారు.

# ప్రముఖ నటుడు మోహన్‌లాల్‌కు దాదాసాహెబ్ ఫాల్కే అవార్డు



**న్యూఢిల్లీ - ప్రజా స్వేచ్ఛ**
కేరళ రాష్ట్రానికి చెందిన ప్రముఖ నటుడు, మలయాళం సూపర్‌స్టార్ మోహన్‌లాల్ దాదా సాహెబ్ ఫాల్కే అవార్డు అందుకోబోతున్నారు. 2023 సంవత్సరానికిగాను ఆయన ఈ అవార్డుకు ఎంపికయ్యారు. ఈ విషయాన్ని కేంద్ర సమాచార, ప్రసార మంత్రిత్వ శాఖ శనివారం ప్రకటించింది. భారత సినిమా రంగానికి మోహన్‌లాల్ చేసిన సేవలకు గుర్తింపుగా ఆయనను దాదాసాహెబ్ ఫాల్కే అవార్డుకు ఎంపికచేశామని సమాచార, ప్రసార శాఖ ఆ ప్రకటనలో పేర్కొంది. భారత సినిమా రంగంలో కొన్ని తరాలపాటు ఆయన నటుడిగా, దర్శకుడిగా, నిర్మాతగా ఎనలేని సేవలు అందించారని కొనియాడింది. ఇండియన్ సినిమాపై ఆయన చెరగని ముద్రవేశారని కీర్తించింది. ఈ నెల 23న అంటే వచ్చే సోమవారం ఆయన 71వ జాతీయ సినిమా అవార్డుల కార్యక్రమంలో దాదాసాహెబ్ ఫాల్కే అవార్డును అందుకోనున్నారు.

# 50 మందికిపైగా పాలస్తీనియన్లు మృతి



**న్యూఢిల్లీ - ప్రజా స్వేచ్ఛ**
ఇజ్రాయిల్ దాడులకు ఇప్పటికే వేలాది మంది పాలస్తీనియన్లు చనిపోయారు. తాజాగా జరిపిన దాడుల్లో మరో 50 మందికిపైగా పాలస్తీనియన్లు మృతి చెందారు. గాజావ్యాప్తంగా శనివారం తెల్లవారుజామున నుంచి జరిపిన దాడుల్లో 51 మంది పాలస్తీనియన్లు మృతి చెందారు. వీరిలో 43 మంది గాజా సిటీకి చెందిన వారే మరణించడం గమనార్హం. ఆగస్టులో ఇజ్రాయిల్ దాడులు ప్రారంభించినప్పటి నుంచి గాజానగర జనాభాలో దాదాపు సగం మంది పాలస్తీనియన్లు ఈ ప్రాంతం నుండి పారిపోయారని పాలస్తీనియన్ సివిల్ డిఫెన్స్ తెలిపింది. కాగా, అక్టోబర్ 2023 నుంచి ప్రారంభమైన ఇజ్రాయిల్ దాడుల వల్ల ఇప్పటివరకు 65,208 మంది మృతి చెందారు. 166,271 మంది గాయాలపాలయ్యారని పాలస్తీనా ఆరోగ్యమంత్రిత్వశాఖ తెలిపింది.

# ఆపరేషన్ సింధూర్ ఎఫెక్ట్..
# అడ్డా మారుస్తున్న జైషే, హిజ్బుల్

**న్యూఢిల్లీ - ప్రజా స్వేచ్ఛ**
పాకిస్థాన్ ప్రేరేపిత జేషై మహమ్మద్ హిజ్‌బుల్ ముజాహిద్దిన్ ఉగ్ర సంస్థలు తమ స్థావరాలను మార్చుకుంటున్నాయి. ఇన్నాళ్లూ పాకిస్థాన్ ఆక్రమిత కశ్మీర్‌లో ఉన్న ఆ సంస్థలు ఇప్పుడు తమ పర్మనెంట్ అడ్డాను ఖైబర్ ఫక్తున్‌క్వాకు మార్చుకుంటున్నట్లు తెలుస్తోంది. ఆపరేషన్ సింధూర్ అనంతరం ఈ పరిణామాలు చోటుచేసుకుంటున్నాయని భారతీయ రక్షణ శాఖ వర్గాలు అనుమానిస్తున్నాయి. చాలా వ్యూహాత్మక రీతిలో ఈ ఉగ్ర సంస్థలు తమ స్థావరాలను మార్చుకుంటున్నట్లు తెలుస్తోంది. భారతీయ దాడులకు పీవోకే అనువుగా ఉండడంతో ఆ సంస్థలు తమ స్థావరాలను మరో చోటుకు మారుస్తున్నాయి. ఖైబర్ ఫక్తునక్వా ప్రాంతం ఆఫ్ఘన్ బోర్డర్ సమీపంలో ఉన్న నేపథ్యంలో ఆ ప్రాంతాన్ని




సురక్షితంగా ఆ సంస్థలు భావిస్తున్నాయి. ఆపరేషన్ సింధూర్ సమయంలో.. బహావల్‌పుర్, ముర్దికి, ముజాఫరాబాద్ పట్టణాల్లో ఉన్న ఉగ్రవాద కేంద్రాలను భారతీయ సైన్యం ధ్వంసం చేసిన విషయం తెలిసిందే. అయితే ప్రస్తుతం ఉగ్ర సంస్థలు మకాం మారుస్తున్న విషయం ప్రభుత్వ అధికారులకు తెలుసు అని కొన్ని వర్గాలు చెబుతున్నాయి. ఉగ్ర స్థావరాల తరలింపులో ప్రభుత్వం సహకరిస్తున్నట్లు కూడా ఇంటెలిజెన్స్ ద్వారా స్పష్టం అవుతోంది. పోలీసుల రక్షణలో జైషే సంస్థ తమ కార్యకలాపాలు సాగిస్తున్నట్లు కొన్ని నివేదికలు చెబుతున్నాయి. కేపీకేలోని మన్‌సెహరా జిల్లాలో ఉన్న గరి హబీబుల్లా పట్టణంలో జైషే మహమ్మద్ సంస్థ పబ్లిక్ రిక్రూట్మెంట్ స్టార్ట్ చేసింది. సెప్టెంబర్ 14వ తేదీన ఇండోపాక్ మ్యాచ్‌కు కొన్ని గంటల ముందే ఈ ప్రక్రియ జరిగినట్లు తెలుస్తోంది. మౌలానా ముఫ్తీ మసూద్ ఇలియాస్ కశ్మీరీ నేతృత్వంలో ఆ డ్రైవ్ జరిగినట్లు భావిస్తున్నారు. ఇలియాస్ కశ్మీరీ ఇండియాలో మోస్ట్ వాంటెడ్ క్రిమినల్. జైషే వ్యవస్థాపకుడు మౌలానా మసూద్ అజార్‌తో అతనికి దగ్గరి సంబంధాలు ఉన్నాయి.

# 60 రోజుల్లో దేశం విడిచి వెళ్లండి..

## సిరియా వలసదారులకు అమెరికా ఆదేశం

**న్యూఢిల్లీ - ప్రజా స్వేచ్ఛ**
ఇప్పటికే అక్రమ వలసదారులపై కఠినంగా వ్యవహరిస్తున్న అమెరికా సిరియన్ వలసదారులకు సంబంధించి కీలక నిర్ణయం తీసుకుంది. సిరియా వలసదారులకు కల్పిస్తున్న తాత్కాలిక రక్షణ హోదాను రద్దు చేస్తున్నట్లు ప్రకటించింది. తాత్కాలిక రక్షణ హోదా కింద రక్షణ పొందుతున్న వారంతా 60 రోజుల్లోగా దేశం విడిచి వెళ్లిపోవాలని ఆదేశించింది. లేదంటే అరెస్టులు చేస్తామని హెచ్చరించింది. కాగా వేల మంది సిరియన్ పౌరులు తాత్కాలిక రక్షణ హోదా కింద అమెరికాలో నివసిస్తున్నారు. 2012 నుంచి



దాదాపు 6 వేలకు పైగా సిరియా వలసదారులు ఈ రక్షణ పొందుతున్నట్లు అంచనా. ఈ క్రమంలో వారి బహిష్కరణపై అమెరికా కీలక నిర్ణయం తీసుకుంది. అక్కడ నెలకొన్న పరిస్థితులు వారిని తిరిగి స్వదేశానికి వెళ్లకుండా నిరోధించలేవని డిపార్ట్‌మెంట్ ఆఫ్ హోమ్‌ల్యాండ్ సెక్యూరిటీ అధికార ప్రతినిధి ట్రిసియా మెక్లాఫ్లిన్ వ్యాఖ్యానించారు. సుమారు రెండు దశాబ్దాలుగా ఉగ్రవాదం, ఉగ్రకార్యకలాపాలకు సిరియా కేంద్రంగా మారిందని, తమ దేశ ప్రయోజనాలకు విరుద్ధంగా అక్కడి వారిని తమ దేశంలో ఉండేందుకు అనుమతించడం కుదరదని ట్రిసియా పేర్కొన్నారు. 60 రోజుల గడువులోగా స్వచ్ఛందంగా దేశం వీడాలని, లేదంటే సంబంధిత చట్టాల కింద అరెస్టు, డిపోర్టేషన్ చేస్తామని వార్నింగ్ ఇచ్చారు.

---

# ఢిల్లీలోని పలు పాఠశాలలకు బాంబు బెదిరింపులు..

**అప్రమత్తమైన పోలీసులు**



**వాషింగ్టన్ : - ప్రజా స్వేచ్ఛ**
దేశ రాజధాని ఢిల్లీ లో మరోసారి బాంబు బెదిరింపులు కలకలం రేపాయి. ఇప్పటికే పలు పాఠశాలలకు, కళాశాలలకు, హైకోర్టుకు ఇలాంటి బెదిరింపులు వచ్చిన విషయం తెలిసిందే. తాజాగా నగరంలోని పలు స్కూల్స్ కు శనివారం ఉదయం బాంబు బెదిరింపులు వచ్చాయి. ద్వారకా నగర్‌లోని ఢిల్లీ పబ్లిక్ స్కూల్ కష్ణ మోడల్ పబ్లిక్ స్కూల్, సర్వోదయ విద్యాలయం సహా పలు పాఠశాలలకు బాంబు బెదిరింపు కాల్స్ వచ్చాయి. ఈ బెదిరింపులతో అప్రమత్తమైన పాఠశాలల యాజమాన్యాలు పోలీసులకు సమాచారం ఇచ్చారు. రంగంలోకి దిగిన పోలీసులు బాంబ్ స్క్వాడ్, డాగ్ స్క్వాడ్ సాయంతో పాఠశాలల వద్దకు చేరుకొని తనిఖీలు చేపట్టారు. ముందు జాగ్రత్త చర్యగా విద్యార్థులు, ఉపాధ్యాయులు, సిబ్బందిని బయటకు పంపి క్షుణ్ణంగా తనిఖీలు చేశారు. అయితే, ఇప్పటి వరకూ జరిపిన తనిఖీల్లో ఎలాంటి పేలుడు పదార్థాలూ, అనుమానాస్పద వస్తువులూ లభించలేదు.

# బెంగళూరులో గుంతల రోడ్లపై జనం నిరసన.




**బెంగళూరు - ప్రజా స్వేచ్ఛ**
గుంతలమయంగా మారిన బెంగళూరు రోడ్ల గురించి నివాసితులు నిరసన తెలిపారు. ప్లకార్డులు చేతపట్టి నినాదాలు చేశారు. అక్కడకు చేరుకున్న పోలీసులు నిరసన నిలిపివేయాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా కాలనీవాసులు, పోలీసుల మధ్య ఘర్షణ జరిగింది. కర్ణాటక రాజధానిలో ఈ సంఘటన జరిగింది. బెంగళూరు రోడ్లు గుంతలమయంగా మారాయి. దీంతో పలు చోట్ల ప్రమాదాలు జరుగుతున్నాయి. రోడ్ల సమస్యను అధికారుల దృష్టికి జనం తీసుకెళ్లినప్పటికీ వారు పట్టించుకోవడం లేదు. కాగా, శనివారం ఉదయం బెంగళూరులోని పలు చోట్ల కాలనీవాసులు నిరసన తెలిపారు. ఐటీ నగరంలో అధ్వాన్నంగా ఉన్న రోడ్ల పరిస్థితిపై ఆందోళన చేపట్టారు. 'బెంగళూరు రోడ్లను కాపాడండి', 'రోడ్లను బాగుచేయండి' అన్న ప్లకార్డులు పట్టుకుని నినాదాలు చేశారు. మరోవైపు పోలీసులు ఆయా ప్రాంతాలకు చేరుకున్నారు. నిరసనలకు అనుమతి లేదని తెలిపారు. నిరసనలు ఆపాలని కాలనీవాసులను డిమాండ్ చేశారు. నిరసన ముగించకపోతే అరెస్టు చేస్తామని వారిని పోలీసులు బెదిరించారు. ఈ నేపథ్యంలో కాలనీవాసులు, పోలీసుల మధ్య వాగ్వాదం, ఘర్షణ జరిగింది. ఈ వీడియో క్లిప్స్ సోషల్ మీడియాలో వైరల్ అయ్యాయి.

# రాంచీలో బయటపడిన ఉగ్రవాదుల శిబిరం


**వాషింగ్టన్ - ప్రజా స్వేచ్ఛ**
ఝార్కండ్‌లోని రాంచీలో ISIS రిక్రూట్‌మెంట్ శిబిరం బయటపడింది. కొన్ని రోజుల క్రితం అనుమానిత ఉగ్రవాది అష్రఫ్ డానిష్‌ను ఢిల్లీ



పోలీసులు అరెస్ట్ చేశారు. అతడి విచారణలో ఉగ్ర శిబిరం గురించి తెలియడంతో రైడ్ చేశారు. పైకి హోటల్‌గా చెప్పుకుంటున్న భవనంలోని అండర్ గ్రౌండ్‌లో ఓ విద్యార్థి ఐసిస్ ఉగ్రవాదుల కోసం బాంబులు తయారు చేయడాన్ని గుర్తించారు. పెద్ద ఎత్తున బాంబు తయారీ పదార్థాలు, ఆయుధాలు స్వాధీనం చేసుకున్నారు.

# రాజీవ్‌గాంధీ హంతకుడిని
# పొగడ్తల్లో ముంచెత్తిన నటుడు విజయ్..!

**వాషింగ్టన్ : - ప్రజా స్వేచ్ఛ**
తమిళగ వెట్రి కళగం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షుడు, ప్రముఖ నటుడు విజయ్ శనివారం నాగపట్టణంలో కార్యకర్తలతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన శ్రీలంక తమిళుల అంశాన్ని లేవనెత్తారు. వారిపై రాజీవ్‌గాంధీ హంతకుడు, ఎల్‌టీటీఈ చీఫ్ వేలుపిళ్లై ప్రభాకరన్ ప్రేమ చూపించాడని అన్నారు. 'ఈలం తమిళులు శ్రీలంకలో ఉన్నా, ప్రపంచంలో మరేచోట ఉన్నా, గొప్ప నాయకుడిని కోల్పోయి బాధపడుతున్నారు. వారికోసం మన గళాన్ని వినిపించాల్సిన అవసరం ఉంది' అని విజయ్ అన్నారు. ఒకప్పటి ఎల్‌టీటీఈ చీఫ్ వేలుపిళ్లై ప్రభాకరన్‌ను ఉద్దేశించి ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. శ్రీలంక



తమిళులకు అనుకూలంగా విజయ్ మాట్లాడటం ఇదే తొలిసారి కాదు. 2008లో ఆ దేశంలో తమిళుల హత్యకు నిరసనగా చెన్నైలో జరిగిన నిరాహార దీక్షలో ఆయన పాల్గొన్నారు. ఎన్నికలు వచ్చిన ప్రతిసారి తమిళనాడు రాజకీయాల్లో ఈ అంశం కూడా ప్రచారాస్త్రంగా పనిచేస్తుంటుంది. తమిళనాడులో మరీ ముఖ్యంగా నాగపట్టణంలోని మత్స్యకారుల్లో ఇదొక భావోద్వేగపూరిత అంశం. 'మత్స్యకారుల సమస్య గురించి సుదీర్ఘ లేఖ రాసి, ఆపై మౌనంగా ఉండే డీఎంకే ప్రభుత్వం లాంటి వాళ్లం మేము కాదు. వారి సమస్యకు పరిష్కారం కొనడం మా కీలక అజెండాలలో ఒకటి. మన జాలర్లపై శ్రీలంక నావికా దళ దాడులకు గల కారణాలు, పరిష్కారాలపై నేను మధురై సమావేశంలో మాట్లాడా. వారికి అండగా నిలబడటం మా కర్తవ్యం' అని అన్నారు. ఇదిలాఉంటే.. భారత మాజీ ప్రధాని రాజీవ్ గాంధీని 1991 మే 21న చెన్నైకి సమీపంలోని శ్రీ పెరంబుదూరు వద్ద ఎల్‌టీటీఈ బృందం మానవ బాంబు ప్రయోగించి హతమార్చింది. రాజీవ్‌గాంధీ హత్యకు కుట్రచేసి, అమలు చేసిన ప్రభాకరన్‌ను విజయ్ ప్రశంసించడం చర్చనీయాంశంగా మారింది.

## మోడీకి ట్రంప్ రిటర్న్ గిఫ్ట్

(మొదటి తరువాయి)

హెచ్ -1బి వీసా హోల్డర్లలో 70 శాతం మంది భారతీయులే' అని ఖర్గే శనివారం తన ఎక్స్ పోస్టులో పేర్కొన్నారు. భారత జాతీయ ప్రయోజనాలే అత్యున్నతమైనవి. బేర్ హగ్స్, హాలో నినాదాలు, మోడీ.. మోడీ అని జపించేలా చేయడం విదేశాంగ విధానం కాదు. విదేశాంగ విధానం అంటే.. మన జాతీయ ప్రయోజనాలను కాపాడడం. భారతదేశాన్ని మొదటి స్థానంలో ఉంచడం. జ్ఞానం, సమతుల్యతతో స్నేహాలను నడిపించడం. దీనిని మన దీర్ఘకాలిక స్థితిని దెబ్బతీసే ప్రమాదం ఉన్న ఉపరితల ధైర్యసాహసాలకు తగ్గించలేము' అని ఖర్గే ఎక్స్ పోస్టులో పేర్కొన్నారు. పెహల్గామ్ దాడి సందర్భంగా భారత్ తలపెట్టిన ఆపరేషన్ సింధూర్ సమయంలో.. భారత్ - పాకిస్తాన్‌ల మధ్య యుద్ధాన్ని తానే ఆపినట్లు- ట్రంప్ పదేపదే చెబుతున్నారు. భారత్ ఎగుమతులపై 50 శాతం సుంకాలు విధించారు. దీంతో దాదాపు పది రంగాల్లో భారత్ 2.17 లక్షల కోట్ల డాలర్లు నష్టపోయినట్లు- అంచనా వేయబడిందని ఖర్గే పోస్టులో పేర్కొన్నారు. భారతీయ అవుట్‌సోర్సింగ్‌ను లక్ష్యంగా చేసుకుని చాబహార్ పోర్టు మినహాయింపు ఎత్తివేయడతో మన వ్యూహాత్మక ప్రయోజనాలకు నష్టం వాటిల్లింది. భారతీయ వస్తువులపై వందశాతం సుంకం విధించాలని ఇయు ఇచ్చిన పిలుపు కూడా అంతే అని ఖర్గే తీవ్రస్థాయిలో విమర్శించారు.

## విదేశాలపై ఆధారపడడమే పెద్ద తప్పు

(మొదటి తరువాయి)

ఆర్థిక వ్యవస్థలా మార్చాలి. ఇతరులతో కలిసి నడుద్దాం కానీ, ఆత్మాభిమానంతో బతుకుదాం. 140 కోట్ల మంది భవిష్యత్తును ఇతర దేశాల మీద వదిలేయబోం అని స్పష్టం చేశారు. ప్రధాని నరేంద్ర మోదీ శనివారం గుజరాత్‌లో పర్యటించారు. ఈసందర్భంగా అక్కడ నిర్వహించిన బహిరంగ సభలో మాట్లాడుతూ కీలక వ్యాఖ్యలు చేశారు. మనకు ప్రధాన శత్రువులు ఎవరూ లేరని, కానీ.. విదేశాలపై ఆధారపడటమే మన ప్రధాన శత్రువు అని వ్యాఖ్యానించారు. హెచ్-1బీ వీసాల దరఖాస్తు రుసుమును అమెరికా లక్ష డాలర్లకు పెంచుతున్నట్లు- ప్రకటించిన సంగతి తెలిసిందే. ఈక్రమంలో మోదీ వ్యాఖ్యలు ప్రాధాన్యం సంతరించు కున్నాయి. నేడు భారత్ విశ్వబంధు స్ఫూర్తితో ముందుకుసాగుతోంది. ప్రపంచంలో మనకు ప్రధాన శత్రువులు ఎవరూ లేరు. మన అతిపెద్ద శత్రువు ఇతరదేశాలపై ఆధారపడటమే. దీన్ని మనం ఓడించాలి. విదేశాలపై ఎక్కువగా ఆధారపడితే.. దేశ అభివృద్ధి విఫలమవుతుంది. ప్రపంచ శాంతి, స్థిరత్వం, శ్రేయస్సు కోసం అత్యధిక జనాభా కలిగిన దేశం ఆత్మనిర్భర్‌గా మారాలి. ఇతరులపై ఆధారపడితే మన ఆత్మగౌరవం దెబ్బతింటుంది. భారతదేశ అభివృద్ధిని, భావితరాలను పణంగా పెట్టలేం' అని మోదీ పేర్కొన్నారు. ఈసందర్భంగా దేశం భరించాల్సిన నష్టాల్లో షిప్పింగ్ రంగం ఒకటని మోదీ పేర్కొన్నారు. 50 ఏళ్ల క్రితం మన దేశంలో తయారుచేసిన నౌకలనే మనం ఉపయోగించుకొనేవాళ్లమన్నారు. కానీ, కాంగ్రెస్ అధికారం లోకి వచ్చిన తరువాత ఆ రంగం పూర్తిగా నాశనమైందని ఆరోపించారు. వారి ప్రభుత్వ హయాంలో స్వదేశం లో నౌకల తయారీపై దృష్టిపెట్టకుండా విదేశీ నౌకలకు అద్దెలు చెల్లించేందుకే ప్రాధాన్యం ఇచ్చారని విమర్శించారు. అందువల్లే ఇప్పటికీ మన వాణిజ్యంలో 90 శాతం విదేశీ నౌకల పైనే ఆధారపడుతున్నా మన్నారు. ఇందుకుగాను మనం ఏటా రూ.6 లక్షల కోట్లు చెల్లిస్తున్నామని వెల్లడించారు. ఇది దేశ రక్షణ బడ్జెట్ కంటే ఎక్కువన్నారు. దీనికి ముందు భావ్‌నగర్‌లో రూ.34,200 కోట్లకు పైగా విలువైన ప్రాజెక్టులను మోదీ ప్రారంభించారు.

## నేడు సూర్యగ్రహణం

(మొదటి తరువాయి)

శుభ కార్యాలు చేయకూడదు. సూతక కాలంలో గర్భిణీ స్త్రీలు, పిల్లలు,వృద్ధులు ముఖ్యంగా జాగ్రత్తగా ఉండాలి. సూర్యగ్రహణాలు గర్భిణీ స్త్రీలను ప్రభావితం చేస్తాయి, ఇది వారి పిల్లలపై ప్రతికూల ప్రభావాలను చూపుతుంది. ఆదివారం సర్వ పితృ అమావాస్య రోజున సూర్యగ్రహణం రాత్రి 10:59 గంటలకు ప్రారంభ మవుతుంది. సూర్యగ్రహణం శిఖరం ఉదయం 01:11 గంటలకు సంభవిస్తుంది. సెప్టెంబర్ 22న ఉదయం 03:23 గంటలకు గ్రహణం ముగుస్తుంది. ఆ రోజు నుండి శరత్ నవరాత్రి కూడా ప్రారంభ మవుతుంది. సూర్యగ్రహణం సూతక కాలం అది ప్రారంభమయ్యే 12 గంటల ముందు ప్రారంభమవుతుంది. దీని ఆధారంగా ఈ సూర్యగ్రహణం సూతక కాలం భారత ప్రామాణిక సమయం ప్రకారం సెప్టెంబర్ 21న ఉదయం 10:59 గంటలకు ప్రారంభం కావాలి. సూర్యగ్రహణం పూర్తి కావడంతో సూతక కాలం ముగుస్తుంది. ఈ సంవత్సరంలో ఇదే చివరి సూర్యగ్రహణం. కానీ, ఇది భారతదేశంలో కనిపించదు. ఫలితంగా దీని సూతక సమయం మన దేశంలో చెల్లదు. కాబట్టి, ఈ సూర్యగ్రహణం ప్రభావం ఇక్కడ ఉండదని అంటున్నారు.

అయితే, హిందూ శాస్త్రాల ప్రకారం ఈ గ్రహణాలను అశుభకరంగా భావిస్తారు. ఈ క్రమంలో, ఈ ఏడాదిలో రెండో పాక్షిక సూర్యగ్రహణం సెప్టెంబర్ 21 రాబోతుంది. కాగా, ఈ గ్రహణం ఎఫెక్ట్ భారత్‌లో ఉండదని సమాచారం. అందువల్ల మన దేశంలో సూతక కాలం వర్తించదు. చంద్రుడు సూర్యుడిని పాక్షికంగా కప్పేయడంతో సూర్యకాంతి కొంతమేర తగ్గుతుంది. 2027 ఆగస్టు 2వ తేదీన సంభవించే సూర్యగ్రహణం ఈ దశాబ్దంలోనే అతి పెద్దది అని చెప్పాలి. ఆ తర్వాత 2114వ ఏడాదిలో ఇలాంటి గ్రహణం సంభవించే ఛాన్స్ ఉంది. కాగా, రేపు ఏర్పడే ఈ పాక్షిక సూర్యగ్రహణం ఆస్ట్రేలియా, న్యూజిలాండ్, అట్లాంటిక్ మహాసముద్రం, అంటార్కిటికా, పసిఫిక్ మహాసముద్రం వంటి ప్రాంతాల్లోనే కనిపిస్తుంది. సూర్యుడి నుంచి వెలువడే యూవీ కిరణాలు కళ్లకు హానికరం.. కాబట్టి ఈ గ్రహణాన్ని నేరుగా చూడొద్దని నిపుణులు సూచిస్తున్నారు. గ్రహణ సమయంలో గర్భిణీ స్త్రీలు ఇంట్లోనే ఉండి తగిన జాగ్రత్తలు తీసుకోవాలి.. ఈ సమయంలో ఆధ్యాత్మిక చింతన చేయడం మంచిదని జ్యోతిష్ట పండితులు తెలియజేస్తున్నారు.

## రేవంత్‌కు కిషన్ రెడ్డి ఫోబియా పట్టుకుంది

(మొదటి తరువాయి)

పాలన, జాతీయ పరిణామాలపై రామ చందర్ రావు కీలక వ్యాఖ్యలు చేశారు. రేవంత్ రెడ్డి పాలనపై విమర్శలు చేస్తూనే, కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీపై కూడా తీవ్రంగా విరుచుకుపడ్డారు. రామ చందర్ రావు మాట్లాడుతూ.. శ్యామ్ పిట్రోడా ఇచ్చిన ట్రైనింగ్ కారణంగా రాహుల్ గాంధీ ఈ స్థితికి వచ్చారు. ఇప్పుడు 'ఓట్ల చోరీ' అనే కొత్త నాటకాన్ని తెరపైకి తెచ్చి ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తున్నారు. వాస్తవానికి ఓట్ల చోరీ ఏదీ లేదు. బోగస్ ఓట్లు- మాత్రం ఉన్నాయి. బోగస్ ఓట్లు- వేరు, ఓట్ల చోరీ వేరు. ఈ తేడా కూడా తెలియని రాహుల్ గాంధీ ఒకసారి ఓట్ల చోరీ అంటారు, ఇంకోసారి హైడ్రోజన్ బాంబ్ అంటారని ఎద్దేవా చేశారు. అంతేకాకుండా.. 'సిబిఐ మీద మాకు నమ్మకం ఉంది. ప్రభుత్వం రాసిన లెటర్ ఇప్పటికే సిబిఐ

ముందుంది. కఉ÷ూఆ ఇచ్చిన రిపోర్ట్ ఆధారంగానే పీసీ ఘోష్ విచారణ చేపట్టారు. అయితే ఆ విచారణలో నిందితులు ఎవరు అన్నది తేల్చారా? విచారణ తర్వాత రాజకీయ నాయకులను ఎవరినైనా అరెస్ట్ చేశారా?' అని ప్రశ్నించారు. 'టె-ర్రరిజం, లెఫ్ట్ -టె-ర్రరిజం రెండూ ఒక్కటే. మావోయిస్టులతో చర్చలు అనేక సార్లు జరిగాయి. కానీ ఆ చర్చల వల్ల హింస తగ్గలేదు, పెరిగింది. హింస పెరగడం వల్లే ఆపరేషన్ కగార్ ముందుకు వచ్చింది. మావోయిస్టులతో చర్చలు జరపాలా వద్దా అన్నది కేంద్ర ప్రభుత్వం నిర్ణయిస్తుంది' అని స్పష్టం చేశారు.

# నేటినుంచి బతుకమ్మ సంబరాలు

(మొదటి తరువాయి)

ఉత్సవాలు, సోమవారం నుంచి శరన్నవరాత్రి ఉత్సవాలు ప్రారంభం కానున్నాయి. ఈ రెండూ కూడా అమ్మవారిని పూజించే పండుగలే. తెలంగాణలో బతుకమ్మకు ఉన్న ప్రత్యేకతే వేరు. ప్రకృతి రమణీయకతకు బతుకమ్మ నిదర్శనం. ఇదో రకంగా గౌరీపూజను చేయడం.. అమ్మవారికి శరన్నవరాత్రులు ఎలా జరుపుతామో తెలంగాణాలో 9రోజులపాటు బతుకమ్మ వేడుకలను అలా జరపడం ఆనవాయితీ. ఈ 9 రోజుల్లో కూడా తీరొక్క పూలతో బతుకమ్మలను పేర్చి మహిళలంతా గుమిగూడా ఆడుకోవడం...ఆడపిల్లలను ఇంటికి రప్పించి వేడుక చేయడం పెద్ద సరదా. తెలంగాణ లోగిళ్లలో కులాలకు అతీతంగా బతుకమ్మను పెద్ద ఎత్తున ఆడుతారు. తొమ్మిది రోజుల బతుకమ్మ వేడుకలు, నవరాత్రుల దేవీ పూజలతో అంతటా సందడి కనిపించనుంది. రంగురంగుల పుష్ప సౌందర్యాల హంగులతో సింగారించు కొనే బంగరు కల్పవల్లిగా బతుకమ్మను తెలంగాణవాసులు భావిస్తారు. ఓ పళ్లెంలో

గుమ్మడి ఆకులు పరచి, వాటిని పసుపు కుంకుమలతో అలంకరిస్తారు. ముందుగా గుమ్మడి పువ్వుల్ని అమర్చి- అక్కడే తంగేడు, బీర, గన్నేరు, నిత్య మల్లె, బంతి వంటి పుష్పాల్నిపేర్చి కూర్చడం కళాత్మకంగా చేస్తారు. అదే పువ్వుల దొంతరపై తమలపాకులో పసుపు గౌరమ్మను అలంకరిస్తారు. ఆ పుష్ప సముదాయాన్నే బతుకమ్మగా వ్యవహరిస్తారు. మహిళలు లయాత్మకంగా అడుగులు వేస్తూ, చుట్టూ ప్రదక్షిణ చేస్తారు. బతుకమ్మ ఆవిర్భావం, గౌరీదేవి లీలలు, సామాజిక జీవన రీతులు, కుటుంబాల అనుబంధాలు, పురాణగాథలు, ఇతిహాస ఘట్టాల్ని వారు పాటల రూపంలో ఆలపిస్తారు. పసుపుబొట్టు పేరిట తాంబూలాలు ఇచ్చి పుచ్చుకొంటారు. బతుకమ్మను పసుపు, కుంకుమలతో ఆరాధించి వివిధ రకాల పదార్థాల్ని నివేదన చేస్తారు. ఆటపాటల అనంతరం, ప్రతి నిత్యం జలాశయాల్లో నిమజ్జనం చేయడం ఈ సంప్రదాయంలో ఒక భాగం. ప్రకృతి స్వరూపిణిగా అమ్మవారిని భావించి, వివిధ పుష్పాలతో పేర్చి 'బతుకమ్మ'గా ఆరాధిస్తారు. బతుకమ్మగా పిలిచే గౌరమ్మ అయినా, దేవీరూపాలలోని పదుగురు అమ్మలయిన లలితాదేవి, అన్నపూర్ణ, రాజరాజేశ్వరి, పార్వతి, మహాలక్ష్మి, గాయత్రి, సరస్వతి, దుర్గ, మహిషాసురమర్దని, అపరాజితాదేవి అందరూ పరాశక్తికి చెందిన ప్రధాన, ఉపప్రధాన, అంశాత్మక స్వరూపాలేనని మన పురాణాలు చెబుతు న్నాయి. భూమిమీది మట్టి, చెట్టు, నీరు, నిప్పులలోనే కాదు, గ్రామగ్రామాన వెలసిన ఎల్లమ్మ, బాలమ్మ, పోలేరమ్మ, పెద్దమ్మలు.. వంటి అమ్మలంతా ఆమెకు ప్రతీకలు, ప్రతిరూపాలే. ఇంతేనా, సమస్త సృష్టికే ఆమెనే మూలం.మహాలయ అమావాస్య నుంచి మహర్నవమి వరకు సాగే ఈ ఉత్సవం తెలంగాణ సాంస్కృతిక సౌరభాల్ని వెదజల్లుతుంది.అందుకే మన జీవన విధానం, సామాజిక ఏకత్వానికి మన పండుగలు ప్రతీకలుగా నిలుస్తున్నాయి. జాతి చరిత్రకు, సంస్కృతికి, సంప్రదాయ వైభవానికి ఈ ఉత్సవాలు ఉపకరిస్తున్నాయి. తెలంగాణకు మాత్రమే ప్రత్యేకమైన బతుకమ్మ పండగలో ప్రకృతి ఆరాధనతో పాటు కుటుంబ కట్టుబాటు, ఆచారాలు ఇమిడి ఉన్నాయి. సంఘంలో క్రమశిక్షణకు, వ్యక్తుల ఆధ్యాత్మిక సరళికి ఇవి దోహదం చేస్తున్నాయి. ఈ పరంపర లోకే ఆశ్వయుజ మాసంలో నిర్వహించే శరన్నవరాత్రులు కూడా వస్తాయి. ఆటపాటల నేపథ్యంగా, నిత్య జీవన రీతికి అనుగుణంగా ఈ సంబరాల్ని కొనసాగిస్తారు. ప్రాణశక్తి, ప్రాణధాత్రి, ప్రాణేశ్వరి అనే ఆదిశక్తి నామాలకు ప్రతిబింబం. బతుకమ్మ అంటే బతుకునివ్వడంతో పాటు, సకల ప్రాణులకూ జీవశక్తిని అందజేసే ప్రకృతి, ఆకృతి- బతుకమ్మ. తొమ్మిది రోజులపాటు బతుకమ్మ సందడి విలసిల్లుతుంది. పూర్ణత్వానికి సంకేతం- తొమ్మిది. నవ విధ భక్తి మార్గాలకు, నవ నిధులకు ప్రతిబింబంగా బతుకమ్మను తొమ్మిది రకాల పుష్పాలతో తొమ్మిది వరసల్లో అమరుస్తారు. ఈ తొమ్మిది రోజుల్లో- మొదటి, రెండో రోజుల్లో బొడ్డెమ్మగా, మూడో రోజు లక్ష్మీదేవిగా, నాలుగో రోజు గౌరమ్మగా ఆరాధిస్తారు. అయిదో రోజు అట్ల బతుకమ్మగా, ఆరో రోజు అలిగిన బతుకమ్మగా, ఏడో రోజు చకినాల బతుకమ్మగా, ఎనిమిదో రోజు దుర్గమ్మగా, తొమ్మిదో రోజు సద్దుల బతుకమ్మగా ఆరాధించడం సంప్రదాయం. తొమ్మిది రోజులూ గౌరీదేవి 'పూలమ్మ'గా పుట్టింటికి తరలి వచ్చినట్లు భావిస్తారు. తమ ఇంటి ఆడబిడ్డగా బతుకమ్మను భావిస్తూ, ఆరాధన చేస్తారు. తొమ్మిదో రోజున సద్దుల బతుకమ్మకు సాగనంపు వేడుక నిర్వహిస్తారు. గౌరమ్మను అత్తవారింటికి- అంటే, శివుడి వద్దకు పంపుతూ, సకల సౌభాగ్యాలూ అనుగ్రహించడానికి మళ్లీ తరలిరమ్మని వేడుకుంటారు. ప్రకృతి నుంచి ఆవిష్కృతమైన పూల పుంత బతుకమ్మ. జలాల్లో సమ్మిళితమై, చివరికి ఆ ప్రకృతిలోనే మమేకమవుతుంది. పూలతో బతుకమ్మ ఆవిర్భవించడం, ఆటపాటలతో అలరింతగా వేడుక చేయడం, నిమజ్జనంతో అనంత ప్రకృతిలో సంలీనం కావడం అనేవి- జగన్మాత సృష్టి, స్థితి, లయాత్మక తత్వాలకు సంకేతాలుగా భావించాలి. నవరాత్రుల్లో చేసే

చక్రార్చనకు మరో రూపమే బతుకమ్మ ఆరాధన. ఇచ్ఛాశక్తి, క్రియాశక్తి, జ్ఞానశక్తుల సమ్మేళన రూపం ఆమె. 'ప్రకృతిని పూజించండి, పరిరక్షించండి. ఆ ప్రకృతే మిమ్మల్ని రక్షిస్తుంది' అనే సామాజిక ఆత్మీయ సందేశాన్ని బతుకమ్మ అందిస్తుంది.

# కోటిమంది మహిళలను కోటీశ్వరులను చేస్తాం

(మొదటి తరువాయి)

ఇప్పటికే 150 ఆర్టిసి బస్సులకు యజమానులను చేశామని తెలియజేశారు. మరో 450 ఆర్టిసి బస్సులకు మహిళలను యజమానులను చేయబోతున్నామని, మహిళలు ఇక వడ్డీవ్యాపారుల వద్దకు వెళ్లాల్సిన అవసరం లేదని పేర్కొన్నారు. మహిళల ఉచిత బస్సు ప్రయాణం కోసం ప్రభుత్వం ఇప్పటి వరకు రూ. 7,422 కోట్లు- చెల్లించిందని, 96 లక్షల కుటు-ంబాలకు సన్నబియ్యం అందించామని అన్నారు. 41 వేల రేషన్ కార్డులు ఇచ్చామని, వడ్డీలేని రుణాలతో మహిళలు వ్యాపారాలు చేయాలని భట్టి విక్రమార్క స్పష్టం చేశారు. మహిళలు మహారాణులుగా ఉండాలనే సంకల్పంతో కాంగ్రెస్ ప్రభుత్వం పనిచేస్తోందని మంత్రి సీతక్క అన్నారు. గతంలో డబ్బుల కోసం మగవారిపై ఆధారపడే పరిస్థితి ఉండేది. మహిళలు ఆర్థికంగా బలపడేలా ప్రభుత్వం ప్రత్యేక పథకాలు తీసుకువచ్చింది. రేవంత్‌రెడ్డి ప్రభుత్వం వచ్చాక మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం కల్పించాం. మహిళలకు కుట్టుమిషన్, ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్‌లు ఏర్పాటు- చేశాం. గ్రామీణ ప్రాంతాల్లో ధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వహణ మహిళా సంఘాలకు అప్పగించాం. సీఎం రేవంత్ రెడ్డి మహిళలకు పెద్దపీట వేశారు. ఉచిత బస్సు సౌకర్యం అందిస్తుంటే.. భారత రాష్ట్ర సమితి ఈ పథకాన్ని అగౌరవపరుస్తూ మహిళలపై విమర్శలు చేస్తోందని




మంత్రి సీతక్క అన్నారు. మహిళల సంక్షేమం, సాధికారత పట్ల కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని రాష్ట్ర మంత్రి సీతక్క అన్నారు. సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలో, డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క, మంత్రి పొన్నం ప్రభాకర్, వివేక్‌ల సహకారంతో తెలంగాణ మహిళల అభ్యున్నతికి అనేక పథకాలు అమలు చేస్తున్నామని ఆమె స్పష్టం చేశారు. కాంగ్రెస్ పార్టీ అంటేనే పేదల సంక్షేమాన్ని కోరే పార్టీ. ఇందిరమ్మ కాలంలోనే మహిళా సంక్షేమానికి పెద్దపీట వేశారు. ఉక్కుమహిళగా నిలిచిన ఇందిరా గాంధీ, తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చిన సోనియమ్మ - ఇద్దరూ మహిళల సాధికారతకు ప్రతీకలని అన్నారు.గతంలోనే కాంగ్రెస్ ప్రభుత్వ ఆధ్వర్యంలో మహిళా సంఘాలు ఏర్పడ్డాయి. నేడు ప్రతి ఏడాది 25 వేల కోట్ల బ్యాంకు రుణాలు మహిళలకు ఇస్తున్నాం. ఆ రుణాలతో మహిళలు పెట్రోల్ బంకులు, శక్తి క్యాంటీ-న్లు, సోలార్ ప్లాంట్లు- ఏర్పాటు- చేస్తున్నారు. మహిళల ద్వారా నడిచే వ్యాపారాలు కోట్లలో ఆదాయాన్ని రాబడుతున్నాయని సీతక్క వివరించారు. నారాయణపేట మహిళా సంఘం ఆరు నెలల్లోనే 13.80 లక్షల ఆదాయం సంపాదించిందని చెప్పారు. హైదరాబాద్ నగరంలో 35 ఇంద్ర మహిళా శక్తి క్యాంటీన్లు మహిళల ద్వారానే నడుస్తున్నాయని తెలిపారు. అంతేకాకుండా.. ఉచిత బస్సు ప్రయాణమే కాకుండా మహిళా సంఘాలను ఆర్టీసీ అద్దె బస్సుల యజమానులుగా చేస్తున్నాం. ప్రభుత్వ పాఠశాల యూనిఫామ్‌లు కూడా మహిళా సంఘాల ద్వారానే కుట్టిస్తున్నారు. దీంతో వారికి ఏటా 30 కోట్ల ఆదాయం వస్తోంది. మహిళా సంఘ సభ్యుల కోసం 10 లక్షల ప్రమాద బీమా, రెండు లక్షల లోన్ బీమా కల్పించాం. ఇప్పటి వరకు 40 కోట్ల ఇన్సూరెన్స్ డబ్బులు చెల్లించాం అని వివరించారు. బీఆర్ఎస్ మహిళలతో దుర్మార్గంగా వ్యవహరించింది. మహిళల 1,800 కోట్ల పొదుపు డబ్బులను కూడా మింగేసింది. నాసిరకం బతుకమ్మ చీరలు ఇచ్చి మహిళలను అవమానపరిచిందన్నారు. ఇప్పుడు ఉచిత బస్సు ప్రయాణం పై తప్పుడు వీడియోలు సృష్టించి మోసం చేయాలని చూస్తోంది. బతుకమ్మ పండుగను రాజకీయాలతో కలుషితం చేస్తోంది.

## చీఫ్ జస్టిస్‌తో సీఎం రేవంత్ భేటీ

(మొదటి తరువాయి)

సంబంధించి మౌలిక వసతుల కల్పన, సిబ్బంది నియామకం అంశాలపై చర్చించారు. వివిధ జిల్లాల్లో కోర్టు భవనాల నిర్మాణం తదితర అంశాలు చర్చకు వచ్చాయి. కొత్త జిల్లాల్లో అవసరమైన చోట కోర్టు భవనాలు, మౌలిక వసతులను కల్పించడంతో పాటు- సిబ్బంది నియామకం చేపట్టాలని హైకోర్టు సీజే ప్రభుత్వానికి సూచించారు.

## కాంగ్రెస్‌లోకి వెళ్లే ఆలోచన లేదు

(మొదటి తరువాయి)

కృష్ణాలో క్రికెట్ ఆడుకోవడం తప్ప ఏమీ ఉండదని రేవంత్ ప్రభుత్వానికి చురకలంటించారు. పదేళ్లలో ఆర్డిఎస్ తుమ్మిళ్ల, పాలమూరు- రంగారెడ్డి పూర్తి చేసుకోలేకపోయామని ఆవేదన వ్యక్తం చేశారు. సిఎం రేవంత్ రెడ్డి కూడా కృష్ణా -ట్రైబ్యునల్ విచారణకు వెళ్లాలని సూచించారు. బిఆర్ఎస్ పార్టీ, మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీశ్ రావు, సంతోష్ సోషల్ మీడియా తన పైనే దాడి చేస్తున్నాయని, సోషల్ మీడియాలో తనపై దాడిని ప్రజలు గమనిస్తున్నారని కవిత పేర్కొన్నారు. బిసి రిజర్వేషన్లపై ప్రభుత్వం నిర్ణయం తీసుకోకపోతే నిరసనలు తెలుపుతామని, ఎమ్మెల్సీ పదవికి రాజీనామా చేశానని..ఆమోదించాలని ఛైర్మన్ ను కోరానని చెప్పారు. ఫోన్ ద్వారా కూడా తన రాజీనామాను తెలియచేశానని అన్నారు. ప్రజాస్వామ్యంలో ఎన్ని పార్టీలు ఉంటే అంత మంచిదని, ప్రజాస్వామ్యంలో కొత్త పార్టీలు వస్తే స్వాగతిస్తామని చెప్పారు. తనతండ్రి పార్టీ పెట్టేప్పుడు కూడా అనేకందిని సంప్రదించారని, తానూ అదే చేస్తున్నానని అన్నారు. తండ్రి పార్టీ నుంచి బహిష్కరణకు గురైన కూతురిని తానేనని అన్నారు. ఆదివారం చింతమడకలో జరిగే బతుకమ్మ వేడుకల్లో పాల్గొంటానని స్పష్టం చేశారు. కాంగ్రెస్ లోకి వెళ్లాలన్న ఆలోచన తనకు లేదని, కాంగ్రెస్ పెద్దలు ఎవరూ నన్ను తనను సంప్రదించలేదని అన్నారు. సిఎంరేవంత్ రెడ్డి ఎందుకలా అంటున్నారో తెలియదని.. భయపడుతున్నా రేమో? నని ఎద్దేవా చేశారు. నిజానికి వెళితేగిలితే రేవంత్ బయటకు వెళతారేమోనని అన్నారు. కాళేశ్వరం అంశంలో తప్ప మాజీ మంత్రి హరీష్ రావుపై తనకు వేరే కోపం లేదని, ఇరిగేషన్ పై 2016 లోనే బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసింట్ కెటిఆర్ కు సూచించానని అన్నారు. నేరుగా సిఎంకే ఫైళ్లు వెళ్తున్నాయని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసింట్ కెటిఆర్ కు చెప్పానని తెలిపారు.

## ఉగ్రవాద కుట్ర భగ్నం

(మొదటి తరువాయి)

పుల్వామా, షోపియన్‌లో జమ్మూకశ్మీర్ పోలీసులు, కౌంటర్ ఇంటెలిజెన్స్ సిబ్బంది కలిసి సోదాలు నిర్వహించారు. ఉగ్రవాద నేరాలకు సంబంధించిన డిజిటల్ పరికరాలతోపాటు పత్రాలను స్వాధీనం చేసుకున్నారు.

## దేశానికి బలహీనమైన ప్రధాని ఉన్నడు

(మొదటి తరువాయి)

విధిస్తున్నట్లు ట్రంప్ ప్రకటించారు. దీనిపై కూడా ప్రధాని మోదీ మౌనంగా ఉంటున్నారని రాహుల్‌గాంధీ విమర్శించారు. అంతేగాక 'ఐ రిపీట్, ఇండియా హాజ్ ఎ వీక్ పీఎం' అని పోస్టు పెట్టి, 2017లో 'ఇండియా హాజ్ ఎ వీక పీఎం' అని తాను పెట్టిన పోస్టును గుర్తుచేశారు. రాహుల్‌గాంధీతోపాటు ప్రతిపక్ష కాంగ్రెస్ నేతలు మనీశ్ తివారీ, పవన్ ఖేరా తదితరులు కూడా ట్రంప్ హెచ్1బీ వీసాల జారీకి లక్ష అమెరికన్ డాలర్ల ఫీజు విధించడంపై విమర్శలు గుప్పిస్తున్నారు. ట్రంప్ నిర్ణయంతో కోట్ల మంది భారత యువతకు నష్టం వాటిల్లనుందని చెప్పారు. అమెరికా ఒక క్రమపద్ధతిలో ఇండియాకు ఉచ్చు బిగిస్తోందని విమర్శించారు. పాకిస్థాన్‌తో కాల్పుల విమరణకు ఒప్పించామని చెప్పడం, భారత ఎగుమతులపై సుంకాలను 50 శాతానికి పెంచడం, ఇప్పుడు వీసాలపై రుసుములు విధించడం లాంటివన్నీ అమెరికా ప్లాన్డ్‌గా చేస్తోందని, దీనిపై భారత్ చడీచప్పుడు లేకుండా ఉంటోందని మండిపడ్డారు.

## సంపాదకీయం

# పిచ్చోడి చేతిలో రాయిలా.. ట్రంప్ నిర్ణయాలు !

అమెరికా అధ్యక్షుడు ట్రంప్ చేతిలో అధికారం..పిచ్చోడి చేతిలో రాయిలా మారింది. ఎప్పుడు ఎలాంటి నిర్ణయాలు తీసుకుంటారో అని అమెరికన్‌లే ఆందోళన చెందుతున్నారు. ఎందుకు ఓటేశామా..అని అమెరికన్ల తో పాటు ఎన్నారైలు కూడా నెత్తీనోరు బాదుకుంటున్నారు. ఎందుకటే ట్రంప్ ఎప్పుడు ఎలాంటి నిర్ణయం ప్రకటిస్తారో తెలియడం లేదు. ఇలాంటి నిర్ణయాలతో విదేశీయులతో పాటు, అమెరికన్లు కూడా తీవ్ర ప్రభావానికి లోనవుతున్నారు. ప్రధానంగా ఉద్యోగాలు కుంచించుకు పోతున్నాయి. ఉపాధి దక్కడం లేదు. విదేశీయులపై ఆంక్షల వల్ల, ట్రంప్ సుంకాల వల్ల అమెరికా ఆర్థిక పరిస్థితి దిగజారిపోతోంది. ఎప్పుడు మాంద్యం ముంచుకొస్తుందో అన్న భయం వెన్నాడుతోంది. తాజాగా హెచ్1 బి వీసాలపై ట్రంప్ తీసుకున్న నిర్ణయంపై టె÷- కంపెనీలు సైతం ఆందోళనచెందుతున్నాయి. అమెరికా అధ్యక్షుడిగా డోనాల్డ్ ట్రంప్ ఎన్నికైన నాటి నుంచి భారత్‌కు షాక్‌ల మీద షాక్‌లు తగులుతూనే ఉన్నాయి. ఇప్పటికే భారీ పన్నులతో భారత ఎగుమతులను దెబ్బకొట్టిన ట్రంప్.. తాజాగా అమెరికాలో ఉద్యోగం చేయాలనుకునే భారతీయులకు గట్టి షాకిచ్చారు. హెచ్1బీ వీసా దరఖాస్తు రుసుమును భారీగా పెంచేశారు. హెచ్1బీ వీసా వార్షిక రుసుమును లక్ష డాలర్లుగా నిర్ణయిస్తూ కార్యనిర్వాహక ఉత్తర్వుపై శుక్రవారం సంతకం చేశారు. ట్రంప్ తీసుకున్న ఈ నిర్ణయం భారత్, చైనాలపై తీవ్ర ప్రభావం చూపనుంది. ఈ ఉత్తర్వు ప్రకారం ఇకపై అమెరికా వేదికగా పని చేస్తున్న కంపెనీలు విదేశీ నిపుణులను నియమించుకోవాలంటే ఇకపై ఏడాదికి లక్ష డాలర్లు చెల్లించాలి. ఇది అమలు సాధ్యమా కాదా అన్నది ఓ నాలుగైదు రోజుల్లో తేలనుంది. అయితే ట్రంప్ టారిఫ్ యుద్ధం కారణంగా అమెరికాలో ఉద్యోగావకాశాలు కూడా సన్నగిల్లుతున్నాయి. అమెరికా కార్మిక శాఖ గణాంకాల ప్రకారం ... గత నెలలో వ్యవసాయేతర ఉద్యోగ నియామకాలు అంచనాల కంటే తగ్గి 22 వేలకు పరిమితమయ్యాయి. అదే సమయంలో నిరుద్యోగిత రేటు- 4.2 శాతం నుంచి 4.3 శాతానికి పెరిగింది. అంతేకాదు, మే, జూన్ నెలలకు విడుదల చేసిన ఉద్యోగ గణాంక అంచనాలను కూడా భారీగా తగ్గించింది. అమెరికా ఆర్థిక వ్యవస్థ ఒత్తిడిలో ఉందనడానికి ఇది సంకేతమని విశ్లేషకులు అంటున్నారు. ట్రంప్ సుంకాలు అమెరికన్ కార్పొరేట్ కంపెనీల లాభాలపైనా ప్రభావం చూపనున్నాయని, దాంతో కంపెనీలు వ్యయ నియం త్రణపై దృష్టి సారిస్తాయని, పర్యవసానంగా అక్కడి జాబ్ మార్కెట్ మరింత బలహీనపడే అవకాశాలు న్నాయని జాండీ వివరించారు. అమెరికాకు ఆర్థిక మాంద్యం ముప్పు పొంచి ఉందని ప్రముఖ ఆర్థిక రేటింగ్ కంపెనీ మూడీస్ చీఫ్ మార్క్ జాండీ హెచ్చరించారు. అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తీసుకుంటున్న విధాన నిర్ణయాలే ఇందుకు కారణమని ఆరోపించారు. ఇటీవల ట్రంప్ పలు దేశాలపై టారిఫ్‌లు విధించిన విషయాన్ని ప్రస్తావించారు. టారిఫ్‌లు ఆయా దేశాలతో పాటు- అమెరికాపైనా ప్రభావం చూపిస్తాయని, దీనికితోడు ట్రంప్ అనుసరిస్తున్న వలస విధానం ఉద్యోగ నియామకాలను నెమ్మదించేలా చేసిందని చెప్పారు. ఫెడరల్ రిజర్వ్ విషయంలో ట్రంప్ నిర్ణయాల ప్రభావం వ్యాపార రంగంపై భారీగా ఉందని, పెట్టు-బడులు మందగించాయని వివరించారు. వీటన్నింటి ఫలితంగా అమెరికా ఆర్థికవృద్ధి నెమ్మదించడంతో పాటు- ద్రవ్యోల్బణం పెరుగుతోందని జాడీ ఆందోళన వ్యక్తం చేశారు. అయితే, ఆర్థిక మందగమనం లక్షణాలు ఇంకా బయటపడనప్పటికీ నిర్మాణ రంగంతోపాటు- ఉత్పాదక రంగంలో సూచనలు కనిపిస్తు న్నాయని అన్నారు. వివిధ దేశాలపై ట్రంప్ విధించిన టారిఫ్‌ల ప్రభావం అమెరికాలోని వినియోగదారుడిపై ఇంకా పూర్తిస్థాయిలో కనిపించడంలేదని జాడీ తెలిపారు. ఈ సందర్భంగా మదుపరులను జాడీ హెచ్చరిస్తూ ఆర్థిక మాంద్యంలో ఏ స్టాక్ కూడా సురక్షితం కాదని సూచించారు. యూఎస్ జీడీపీలో మూడోవంతు అంటే 33.33 శాతం ఇప్పటికే తిరోగమనంలోకి జారుకుందని జాండీ తెలిపారు. రాష్ట్రాలవారీగా చూస్తే, వ్యోమింగ్, మోంటానా, మిన్నెసోటా, మిస్సిస్సిప్పీ, కాన్సాస్, మసాచుసెట్స్‌కు ఆర్థిక మాంద్యం ముప్పు పొంచి ఉందన్నారు. ట్రంప్ అధికారంలోకి వచ్చిన తరువాత ప్రభుత్వ ఉద్యోగాలకు భారీగా కోతపెట్టడంతో వాషింగ్టన్ డీసీ కూడా ఆర్థిక ఇబ్బందులెదుర్కొంటోందని అన్నారు. 2008లో అమెరికా ఆర్థిక సంక్షోభాన్ని ముందే అంచనావేసిన ఆర్థికవేత్తల్లో జాండీ ఒకరు. ఆ సంక్షోభం అమెరికాతో పాటు మొత్తం ప్రపంచాన్ని కుదిపేసిన సంగతి విదితమే. అమెరికాలో ధరలు, ముఖ్యంగా నిత్యావసరాల రేట్లు- మళ్లీ పెరుగుతున్నా యని.. త్వరలోనే అందుకోలేని స్థాయికి ధరలు ఎగబాకవచ్చని జాండీ అన్నారు. తాజా ద్రవ్యోల్బణ గణాంకాలు కూడా ఈ విషయాన్ని స్పష్టం చేస్తున్నా యన్నారు. ధరాభారం కారణంగా అమెరికన్ల కొనుగోలు శక్తి కూడా తగ్గిందని, వినియోగదారుల వ్యయ వృద్ధి 2008-09 ఆర్థిక సంక్షోభ కాలం నాటి కనిష్ఠ స్థాయికి జారుకుందన్నారు. ఈ జూలై లో అమెరికాలో వినియోగదారు ధరల ఆధారిత ద్రవ్యోల్బణం మరో 0.2 శాతం పెరిగి 2.7 శాతానికి చేరుకుంది. వచ్చే ఏడాదికాలంలో సూచీ 4 శాతానికి ఎగబాకవచ్చని జాండీ అంచనా వేశారు. తత్ఫలితంగా అమెరికన్ల కొనుగోలు శక్తి మరింత తగ్గిపోవచ్చని జాండీ వివరించారు. వరుసగా రెండు త్రైమాసికాల పాటు జీడీపీ వృద్ధి రేటు క్షీణిస్తే ఆ దేశం ఆర్థిక మాంద్యంలోకి జారుకున్నట్లు గా పరిగణిస్తారు. ట్రంప్ సుంకాల యుద్ధం ఫలితంగా ... ఈ ఏడాది తొలి త్రైమాసికం జనవరి-మార్చి లో అమెరికా జీడీపీ 0.50 శాతం క్షీణించగా.. రెండో త్రైమాసికం (ఏప్రిల్-జూన్)లో మాత్రం 3.3 శాతం వృద్ధిని నమోదు చేయగలిగింది. ప్రస్తుతం అమెరికా పరిస్థితి చావుతప్పి కన్ను లొట్టబోయినట్లుగా ఉంది. పెరుగు తున్న ధరలు, సుంకాలతో పెరిగిన వాణిజ్య అనిశ్చితి, తగ్గుతున్న కొనుగోళ్లు మున్ముందు త్రైమాసికాల్లో ఆ దేశ జీడీపీని మాంద్యంలోకి నెట్టవచ్చునని తెలుస్తుంది. తాజా నిర్ణయాలు మరింత సంక్షోభానికి కారణం అవుతాయని అంటున్నారు. విదేశ నిపుణులు ముఖ్యంగా భారతీయులు వెళితే అమెరికాలో పనిచేసే వారు కరువవుతారని ఆందోళన చెందుతున్నారు. అయితే ట్రంప్ నిర్ణయాలను అక్కడి చట్టాలు అడ్డుకుంటాయా లేదా అన్నదానిపై ఆధారపడి ఉంటుంది.

# హాంగ్‌కాంగ్‌లో 450 కేజీల బాంబు గుర్తింపు.

### వేల మంది తరలింపు




**హాంగ్‌కాంగ్ సిటీ: - ప్రజా స్వేచ్ఛ**
హాంగ్‌కాంగ్ లో రెండో ప్రపంచ యుద్ధం నాటి బాంబును గుర్తించారు. ఆ బాంబు సుమారు 450 కేజీల బరువు ఉన్నది. క్వారీ బేలో నిర్మాణ కార్మికులకు ఆ బాంబు దొరికింది. అయితే దాన్ని నిర్వీర్యం చేసేందుకు వేల మందిని అక్కడి నుంచి తరలించారు. రెండో ప్రపంచ యుద్ధానికి చెందిన ఆ బాంబును అమెరికా తయారు చేసినట్లు అధికారులు పేర్కొన్నారు.ఆ బాంబు సుమారు 1.5 మీటర్ల ఎత్తు ఉంటుంది. దాదాపు వెయ్యి పౌండ్ల బరువు అంటే సుమారు 450 కేజీల బరువు ఉందన్నమాట. అది రెండో ప్రపంచ యుద్ధం కాలం నాటి బాంబు అని నిర్ధారణ జరిగినట్లు పోలీసు ఆఫీసర్ ఆండీ చాన్ టిన్ చూ తెలిపారు. బాంబును నిర్వీర్యం చేయడంలో హై రిస్క్ ఉన్నందున వేల మందిని మరో ప్రాంతానికి తరలించినట్లు ఆయన చెప్పారు. సుమారు 1900 ఇండ్ల నుంచి ఆరు వేల మందిని తరలించారు. శుక్రవారం రాత్రి బాంబు డియాక్టివేషన్ మొదలైంది. శనివారం ఉదయం 11.30 నిమిషాల వరకు కొనసాగింది. ఈ ఆపరేషన్‌లో ఎవరూ గాయపడలేదు. హాంగ్‌కాంగ్‌లో రెండో ప్రపంచ యుద్ధం కాలం నాటి బాంబులు తరుచూ బయటపడుతూనే ఉన్నాయి. సెకండ్ వరల్డ్ వార్ సమయంలో హాంగ్ కాంగ్ సిటీని జపనీస్ దళాలు ఆక్రమించాయి. జపనీస్ మిలిటరీ, షిప్పింగ్ కోసం బేస్‌గా వాడుకున్నారు. జపనీస్ సైన్యాన్ని దెబ్బతీయాలన్న ఉద్దేశంతో అమెరికా, వాటి మిత్రదేశాలు హాంగ్‌కాంగ్‌పై బాంబులు జార విడిచాయి.

# 140 కోట్ల జనాభా కలిన ఇండియా నిస్సహయత స్థితిలో ఉంది

### అరవింద కేజ్రీవాల్




**వాషింగ్టన్ :- ప్రజా స్వేచ్ఛ**
హెచ్1బీ వీసా ఫీజు పెంచుతూ ట్రంప్ తీసుకున్న నిర్ణయాన్ని ఆమ్ ఆద్మీ పార్టీ అధినేత, ఢిల్లీ మాజీ సీఎం అరవింద కేజ్రీవాల్ తీవ్రంగా వ్యతిరేకించారు. భారత్ ప్రధాని కనీసం ఏదైనా చేయండి, మీ నిర్లక్ష్యంతో 140 కోట్ల జనాభా కలిన ఇండియా నిస్సహయత స్థితిలో ఉందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఇంత జరుగుతున్న మీరు ఏమి చేయలేరా? అని సోషల్ మీడియా వేదికగా ప్రశ్నించారు. క్లిష్ట తరహా పరిస్థితులను ప్రధాని మోడీ కంట్రోల్ చేయలేపోతున్నారని, ఆయన చర్యలతో 140 కోట్ల భారతీయులు నిరుత్సహపడుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. హెచ్1బీ వీసా ఫీజు పెంపుతో భారతీయల మీద పెను ప్రభావం పడనుందని కేజ్రీవాల్ అన్నారు. కాగా ఇవాళ H-1B వీసా దరఖాస్తులపై USD 100,000 రుసుము విధించాలని US ప్రభుత్వం నిర్ణయించింది. ట్రంప్ తీసుకున్న ఈ నిర్ణయం వచ్చే నెల సెప్టెంబర్ 21నుంచి అమలోకి రానుంది. అక్రమ వలసదారులను కట్టడి చేయడమే లక్ష్యంగా ఈ నిర్ణయం తీసుకున్నట్లు యూఎస్ ప్రభుత్వం పేర్కొంది. తమ నిర్ణయంతో నాణ్యమైన ఉద్యోగులకు ఉపాధి లభిస్తుందని ఓ ప్రకటనలో పేర్కొంది.

# యూరప్ దేశాల్లో ఎయిర్‌పోర్టులపై సైబర్ దాడి..

### విమానాల రాకపోకలకు తీవ్ర అంతరాయం

**వాషింగ్టన్ -ప్రజా స్వేచ్ఛ**
యూరోపియన్ దేశాల్లోని ఎయిర్‌పోర్టులు సైబర్‌దాడి కి గురయ్యాయి. లండన్ లోని హీత్రో ఎయిర్‌పోర్టు, బెల్జియంలోని బ్రసెల్స్ ఎయిర్‌పోర్టు, జర్మనీలోని బెర్లిన్ ఎయిర్‌పోర్టు సహా పలు యూరోపియన్ దేశాల్లోని విమానాశ్రయాల పై సైబర్‌దాడి జరిగింది. దాంతో విమానాల రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది.సైబర్ నేరగాళ్లు సర్వీస్ ప్రొవైడర్లను లక్ష్యంగా చేసుకోవడంతో చెక్-ఇన్, బోర్డింగ్ వ్యవస్థలు వంటి సేవలు నిలిచిపోయినట్లు విమానాశ్రయ అధికారులు వెల్లడించారు. విమానాశ్రయ సేవల్లో



అంతరాయం నెలకొనడంతో అనేక విమానాలు ఆలస్యం కాగా.. పలు విమానాలు రద్దయినట్లు అంతర్జాతీయ మీడియా వర్గాలు పేర్కొన్నాయి. దాంతో వివిధ దేశాలకు వెళ్లాల్సిన వేలమంది ప్రయాణికులపై ప్రభావం పడింది. విమాన సర్వీసుల పునరుద్ధరణ గురించి తెలుసుకోవడానికి సంబంధిత వెబ్‌సైట్లను పరిశీలించాలని అధికారులు ప్రయాణికులకు సూచించారు.సైబర్ దాడి కారణంగా బ్రసెల్స్ విమానాశ్రయంలోని ఆటోమేటెడ్ చెక్-ఇన్, బోర్డింగ్ సేవలు పనిచేయడం లేదని అక్కడి అధికారులు పేర్కొన్నారు. ప్రస్తుతం సిస్టమ్‌ను సరిచేసేందుకు తమ సాంకేతిక బృందం శ్రమిస్తోందని, త్వరలో సమస్యను పరిష్కరిస్తామని అన్నారు. ఇప్పటికే విమానాశ్రయానికి చేరుకున్న ప్రయాణికుల సౌకర్యార్థం పలు ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు.యూరప్‌లోని దాదాపు అన్ని ముఖ్య విమానాశ్రయాలు సైబర్ దాడికి గురైనట్లు అంతర్జాతీయ మీడియా వర్గాలు పేర్కొన్నాయి. సిస్టమ్ ప్రొవైడర్‌లో తలెత్తిన సాంకేతిక సమస్యవల్ల విమానాలు ఆలస్యమవడంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లు తెలిపారు.

# నేటి నుంచి 30 దాకా బతుకమ్మ సంబురాలు

### షెడ్యూల్ విడుదల చేసిన ప్రభుత్వం

**హైదరాబాద్ -ప్రజా స్వేచ్ఛ**
రాష్ట్ర ప్రభుత్వ ఆధ్వర్యంలో ఆదివారం నుంచి ఈనెల 30 దాకా బతుకమ్మ సంబురాలను ఘనంగా నిర్వహించ నున్నారు. ఈ మేరకు శనివారం షెడ్యూల్‌ను విడుదల చేశారు. రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల్లో ఈ వేడుకలను నిర్వహించనున్నారు.

షెడ్యూల్ ఇలా

21/09/2025
-వేయి స్తంభాల గుడి, వరంగల్,
బతుకమ్మ ప్రారంభోత్సవం (సాయంత్రం), హైదరాబాద్
శివారులో మొక్కలు నాటడం (ఉదయం)

22/09/2025
-శిల్పరామం, హైదరాబాద్
-పిల్లలమర్రి, మహబూబ్‌నగర్

23/09/2025
-బుద్ధవనం, నాగార్జునసాగర్, నల్గొండ

24/09/2025
-కాళేశ్వర ముక్తేశ్వర ఆలయం, భూపాలపల్లి
-సిటీ సెంటర్, కరీంనగర్

25/09/2025
-భద్రాచలం ఆలయం- కొత్తగూడెం, ఖమ్మం
-జోగులాంబ అలంపూర్, గద్వాల
-స్టేట్ ఆర్ట్ గ్యాలరీ, హైదరాబాద్, బతుకమ్మ ఆర్ట్ క్యాంప్ (25/09/2025 నుంచి 29/09/2025 వరకు)

26/09/2025





తెలంగాణ న్యాయవాదుల హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షుడు తరిగొప్పుల మహేందర్ ప్రజాపతి రిటైర్ జడ్జి కాంగ్రెస్ నాయకుడు రంగారెడ్డి జిల్లా అధికార ప్రతినిధి

-అలీ సాగర్ రిజర్వాయర్, నిజామాబాద్
-ఆదిలాబాద్, మెదక్
-నెక్లెస్ రోడ్, హైదరాబాద్, సైకిల్ ర్యాలీ (ఉదయం)

27/09/2025
-మహిళల బైక్ ర్యాలీ - నెక్లెస్ రోడ్, ట్యాంక్‌బండ్, హైదరాబాద్ (ఉదయం)
-ఐటి కారిడార్, హైదరాబాద్, బతుకమ్మ కార్నివల్ (సాయంత్రం)

28/09/2025
-ఎల్‌బి స్టేడియం, హైదరాబాద్, గిన్నీస్ వరల్డ్
రికార్డ్ (10,000కిపైగా మహిళలతో 50 అడుగుల బతుకమ్మ)

29/09/2025
-పీపుల్స్ ప్లాజా, హైదరాబాద్, ఉత్తమ బతుకమ్మ పోటీలు, సరస్ ఫెయిర్

30/09/2025
-హైదరాబాద్ ట్యాంక్‌బండ్, గ్రాండ్ ఫ్లోరల్ పరేడ్, వింటేజ్ కారు ర్యాలీ, బతుకమ్మ లైటింగ్ ఫ్లోట్స్, ఇకెబానా
జపనీయుల ప్రదర్శన, సెక్రటేరియట్‌పై మ్యాప్ లేజర్ షో

# ఎంబిబిఎస్ లో సీట్ సంపాదించిన సంజయ్

అభినందించి ఘనంగా సన్మానించిన పి ఎల్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు డాక్టర్ పిల్లోడి లక్ష్మయ్య




**ప్రజా స్వేచ్ఛహైదరాబాద్ ప్రతినిధి**
రవీంద్రభారతిలో మంబాపూర్ గ్రామానికి చెందిన ఆనందం శ్యామల దంపతులకు మూడవ కుమారుడు సంజయ్ చిన్నప్పటినుంచి చదువులో మంచి జ్ఞానం కలిగి చదువుకుంటాడు అదేవిధంగా తన కోరిక డాక్టర్ కావాలి అని రాత్రనకా పగలనకా రెయిన్ పగలు కష్టపడి చదువుకోవడం జరిగింది నిన్న దినమున ఎంబీబీఎస్ మహాబూబ్ నగర్ లో మెడికల్ కాలేజీలో సీట్ రావడం ఎంతో సంతోషకరం పి ఎల్ పౌండేషన్ డాక్టర్ పిల్లోడి లక్ష్మయ్య,హెల్పింగ్ ఆర్ట్ సొసైటీ స్వచ్ఛంద సంస్థ వ్యవస్థాపకులు తోటే విజయకుమార్,ఉమ్మడి నలగొండ జిల్లా బ్యూరో మచ్చ రమేష్,దర్బార్ సుభాష్ ఎంబిబిఎస్ సీట్ సంపాదించుకున్న సంజయ్.ని సన్మానించారు.తెలంగాణ రాష్ట్ర శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ ఫోన్ ద్వారా సంజయ్ కి అభినందనలు తెలిపారు.నీకు మంచి భవిష్యత్తు ఉంది రాబోయే కాలంలో ఇంకను పై చదువులు పట్టుదలతో చదివి ఉన్నత స్థాయి వరకు ఎదగాలన్నారు.ఈ కార్యక్రమంలో సంజయ్ తల్లి తండ్రి తదితరులు పాల్గొన్నారు.

# సీ.ఎం.రిలీఫ్ ఫండ్ తో ఎంతో మంది పేదలకు లబ్ది

ఎమ్మెల్యే సుదీర్ రెడ్డి



**ప్రజా స్వేచ్ఛ ఎల్ బి నగర్ నియోజకవర్గ ప్రతినిధి**
బాధిత తమ్ముడు నవీన్ కి 2,00,000 రూపాయల ఎల్.ఓ.సీ.అందజేస్తున్న ఎల్.బి.నగర్ శాసనసభ్యులు దేవిరెడ్డి సుదీర్ రెడ్డిగడ్డిఅన్నారం డివిజన్ పరిధిలోని కోదండరాం నగర్ నందు నివాసం ఉండే శ్రీధర్ వెన్నుముక సమస్యలకు సంబంధించిన పలు సమస్యలతో బాధపడుతున్న నేపథ్యంలో అయితే వారి యొక్క ఆర్థికస్థితులు బాగలేక వారి కుటుంబసభ్యులు ఎల్.బి.నగర్ శాసనసభ్యులు దేవిరెడ్డి సుదీర్ రెడ్డి ని సంప్రదించారు.వెంటనే స్పందించిన సుదీర్ రెడ్డి అట్టి ఆపరేషన్ కు కావలసిన డబ్బుల వివరాలను ముఖ్యమంత్రి సహాయనిదికి దరఖాస్తు చేయడం జరిగింది.దానికి గాను వారికి 2,00,000(రెండు లక్షల రూపాయలు) ఎల్.ఓ.సీ.చెక్కు మంజూరు కావడం జరిగిందని ఈ సందర్భంగా సుదీర్ రెడ్డి మాట్లాడుతూ పేదల ఆరోగ్య పరిరక్షణకుసీ.యం.సహాయనిధి దోహదపడుతుంది అని అన్నారు.ఈ పథకం పేదలకు ఓ వరం లాంటిది అని,పేద ప్రజలకు నాణ్యమైన అధునాతన వైద్య సేవలనుపొందేందుకుసీ.ఎం.సహాయనిది అండగా ఉంటుంది అని అన్నారు ఈ కార్యక్రమంలో భారస నాయకులు యాద శంకర్, తదితరులు పాల్గొన్నారు.

# మోడీ జన్మదిన సందర్భంగా సేవా పక్షం ఆధ్వర్యంలో స్వచ్ఛభారత్



**ప్రజా స్వేచ్ఛశేరి లింగంపల్లి**
సేవాపక్షంలో భాగంగా శుక్రవారం నాడుప్రధానమంత్రి నరేంద్ర మోడీ జన్మదిన 75 పురస్కరించుకొని మియాపూర్ డివిజన్ బిజెపి అధ్యక్షుడు ఆకుల లక్ష్మణ్ ముదిరాజ్ ఆధ్వర్యంలో స్వచ్ఛభారత్ కార్యక్రమాన్ని మక్త మహబూబ్ పేటలో పార్టీ శ్రేణులు నిర్వహించారు. గవర్నమెంట్ స్కూల్లో గుండె గణేష్ ముదిరాజ్ ఆధ్వర్యంలో స్కూల్లో టాయిలెట్స్ పరిసరాలను శుభ్రపరచడం జరిగింది. అదేవిధంగా ఓంకార్ నగర్ లో పారనంది నాగుల్ ఆధ్వర్యంలో అమ్మ పేరు మీద ఒక మొక్క నాటడం జరిగింది.ఈ కార్యక్రమంలో సేవాపక్ష కన్వీనర్ పట్టాభిరామ్, కో కన్వీనర్లు డి.చందు ఎ. మన్యం, జిల్లా సెక్రెటరీ మాణిక్య రావు, జిల్లా ఎస్టీ జనరల్ సెక్రెటరీ విజేందర్ సింగ్, మియాపూర్ డివిజన్ ఉపాధ్యక్షులు సురేష్ ముదిరాజ్ డివిజన్ ప్రధాన కార్యదర్శి లు జె. శ్రీనివాస్, కె.ప్రసాద్ మహిళా మోర్చా అధ్యక్షురాలు మాధవి జె. శ్రీధర్, జె.రాము, దత్తుయాదవ్, సోనుయాదవ్, హరి, నరేష్, సీనియర్ నాయకులు ప్రభాకర్ , ఓంకార్ నగర్ బస్తివాసులు మొదలైన వారు పాల్గొన్నారు.

# తెలంగాణ ప్రజలందరికీ బతుకమ్మ శుభాకాంక్షలు తెలిపిన తరిగొప్పుల మహేందర్ ప్రజాపతి మరియు తరిగొప్పుల అమరేందర్




**హైదరాబాద్ ప్రజా స్వేచ్ఛ**
తెలంగాణ రాష్ట్ర ప్రజలందరికీ బతుకమ్మ పండుగ సందర్భంగా తరిగొప్పుల మహేందర్ ప్రజాపతి, రిటైర్డ్ జిల్లా జడ్జి, మరియు తరిగొప్పుల అమరేందర్, తెలంగాణ హైకోర్టు న్యాయవాది తమ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ పండుగ తెలంగాణ సంస్కృతికి, ఆచారాలకు, మరియు ప్రకృతికి ప్రతీక అని వారు పేర్కొన్నారు.బతుకమ్మ పండుగ తెలంగాణ ప్రజలకు ఒక ప్రత్యేకమైన పండుగ. ఇది ప్రకృతిని పూజించే ఒక గొప్ప సంప్రదాయం. తొమ్మిది రోజుల పాటు సాగే ఈ పండుగలో మహిళలు వివిధ రకాల పూలను సేకరించి వాటిని అందంగా ఒక కూర్పులా పేర్చి, బతుకమ్మను తయారు చేస్తారు. ఈ పూల కూర్పును గౌరీదేవి ప్రతిరూపంగా భావించి పూజిస్తారు. ప్రతి రోజు ఒక ప్రత్యేకమైన ప్రసాదాన్ని తయారు చేసి నైవేద్యంగా సమర్పిస్తారు. ఈ సందర్భంగా, తరిగొప్పుల మహేందర్ ప్రజాపతి మాట్లాడుతూ, "బతుకమ్మ పండుగ మన సంస్కృతిలో ఒక అద్భుతమైన భాగం. ఇది ప్రకృతిని గౌరవించడాన్ని, సహజీవనాన్ని ప్రోత్సహిస్తుంది. పూలు, పండ్లు, చెట్లు వంటి ప్రకృతిలోని భాగాలను మనం పూజిస్తాము. ఇది మన పూర్వీకులు మనకు నేర్పిన గొప్ప విలువ." అని అన్నారు. ఈ పండుగ కేవలం ఒక వేడుక మాత్రమే కాదని, ఇది మానవ సంబంధాలను, కుటుంబ బంధాలను, మరియు సమాజంలో ఐక్యతను పెంపొందించే ఒక వేదిక అని ఆయన చెప్పారు. తరిగొప్పుల అమరేందర్, హైకోర్టు న్యాయవాది, మాట్లాడుతూ, "బతుకమ్మ పండుగ తెలంగాణ ఆడబిడ్డల పండుగ. ఈ పండుగలో ఆడపడుచులు అందరూ కలిసి ఒక చోట చేరి, బతుకమ్మను పూజించి, ఆ తరువాత బతుకమ్మ చుట్టూ తిరుగుతూ పాడే పాటలు మన సంప్రదాయానికి ప్రతీకగా నిలుస్తాయి. ఈ పాటల్లో తెలంగాణ సంస్కృతి, చరిత్ర, మరియు జీవిత అనుభవాలు స్పష్టంగా కనిపిస్తాయి." అని అన్నారు. ఈ పండుగలో ఆడవారు ఎంతో ఆనందంగా, ఉత్సాహంగా పాల్గొంటారని, ఇది వారి జీవితాల్లో కొత్త ఉత్సాహాన్ని నింపుతుందని ఆయన తెలిపారు. బతుకమ్మ పండుగ చివరి రోజున, బతుకమ్మను నీటిలో నిమజ్జనం చేయడం కూడా ఒక ప్రత్యేకమైన ఆచారం. ఇది ప్రకృతిలో మనం తీసుకున్న ప్రతిదాన్ని తిరిగి ప్రకృతికే ఇవ్వడం అనే గొప్ప సందేశాన్ని ఇస్తుందని వారు పేర్కొన్నారు. బతుకమ్మ నిమజ్జనం ద్వారా, పర్యావరణానికి ఎటువంటి హాని కలగకుండా పూలను నీటిలో కలిపే విధానం, మన పూర్వీకుల దూరదృష్టికి నిదర్శనం అని వారు అభిప్రాయపడ్డారు. తెలంగాణ రాష్ట్ర ప్రజలందరికీ, ముఖ్యంగా పండుగలో చురుగ్గా పాల్గొనే మహిళలకు, తరిగొప్పుల మహేందర్ ప్రజాపతి మరియు తరిగొప్పుల అమరేందర్ తమ బతుకమ్మ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ పండుగ అందరి జీవితాల్లో ఆనందం, సౌభాగ్యం, శాంతి మరియు శ్రేయస్సును తీసుకురావాలని ఆకాంక్షించారు. ఈ పండుగ సందర్భంగా, రాష్ట్రంలో ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని, భవిష్యత్తులో తెలంగాణ రాష్ట్రం మరింత అభివృద్ధి సాధించాలని వారు ఆకాంక్షించారు.

# మెదక్‌లో పోలీస్ పరేడ్

అదనపు ఎస్పీ సమీక్ష




**ప్రజా స్వేచ్ఛ మెదక్ జిల్లా ప్రతినిధి**
మెదక్ జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాస రావు ఆదేశాల మేరకు ప్రతి శనివారం జిల్లా పోలీస్ సిబ్బందికి పరేడ్ నిర్వహించడం జరుగుతోంది. మెదక్ జిల్లా పోలీస్ కార్యాలయంలో జరిగిన పరేడ్‌కు జిల్లా అదనపు ఎస్పీ ఎస్.మహేందర్ హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆయన పోలీస్ సిబ్బంది క్రమశిక్షణ,శారీరక దారుఢ్యం,యూనిఫాం డ్రస్ కోడ్, విధుల పట్ల చూపుతున్న చురుకుదనం తదితర అంశాలను సమీక్షించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,పరేడ్ ద్వారా పోలీస్ సిబ్బందిలో ఫిట్‌నెస్, క్రమశిక్షణ మరియు టీమ్ స్పిరిట్ పెంపొందుతుందని పేర్కొన్నారు.జిల్లా ఎస్పీ మార్గదర్శకత్వంలో ప్రతి పోలీస్ సిబ్బంది ప్రజలతో మర్యాదపూర్వకంగా, వినయంతో వ్యవహరించాలన్నారు.ప్రజల్లో నమ్మకాన్ని పెంచే విధంగా తమ సేవలు కొనసాగించాలని సూచించారు.నేర నివారణ, శాంతి భద్రతల పరిరక్షణలో కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని,ప్రజా సమస్యల పరిష్కారంలో అప్రమత్తంగా ఉండాలని సిబ్బందికి ఆదేశాలు జారీ చేశారు.పరేడ్ అనంతరం పోలీస్ సిబ్బందితో సమావేశమై,వారి సంక్షేమానికి సంబంధించిన విషయాలను సమీక్షించారు.జిల్లా పోలీస్ విభాగం ఎల్లప్పుడూ ప్రజల భద్రతకు అంకితమై ఉందని అదనపు ఎస్పీ ఎస్. మహేందర్ స్పష్టం చేశారు.

# ఎమ్మెల్యే అనుచరుడి పేరుతో సుదర్శన్ నగర్ లో అక్రమ షెడ్ నిర్మాణం

పట్టించుకొని టౌన్ ప్లానింగ్ అధికారులు



**ప్రజా స్వేచ్ఛ శేరిలింగంపల్లి ప్రతినిధి**
శేరిలింగంపల్లి నియోజకవర్గం లో అక్రమ నిర్మాణాలపై ప్రజలు ఎన్నోసార్లు ఫిర్యాదు చేసినా చర్యలు లేకపోవడం ఆందోళన కలిగిస్తోందితాజాఉదాహరణగాసుదర్శన్ నగర్ కాలనీలో జిహెచ్ఎంసి శేరిలింగంపల్లి సర్కిల్ ఆఫీస్ ఎదురుగానే ఒక షెడ్‌ను అక్రమంగా నిర్మిస్తున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు.ఈ నిర్మాణం వెనుక శేరిలింగంపల్లి ఎమ్మెల్యేకు సన్నిహితుడిగా చెప్పుకునే సాయి అనే వ్యక్తి ఉన్నారని సమాచారంప్రజల అభ్యంతరాలను పట్టించుకోకుండా నేను ఎమ్మెల్యే మనిషిని,నన్నే అడుగుతారా అని బెదిరింపులు చేస్తూ నిర్మాణాన్నికొనసాగిస్తున్నాడని స్థానికుల ఆరోపణఅధికార యంత్రాంగం ఆఫీస్ ముందే జరుగుతున్న ఈ అక్రమ కార్యకలాపంపై ఎటువంటి స్పందన కనబడకపోవడం, ప్రజలలో అనుమానాలు రేకెత్తిస్తోంది.ప్రజా ప్రతినిధుల పేరును వినియోగించి ఇలాంటి అక్రమాలు జరగడం ప్రజాస్వామ్యానికి ముప్పు అని,ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలకు విరుద్ధమని స్థానికులు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. జిహెచ్ఎంసి ఆఫీస్ ఎదురుగానే జరుగుతున్న నిర్మాణాన్ని ఆపలేని పరిస్థితి అధికారుల విధులపట్ల నిర్లక్ష్యాన్ని ప్రతిబింబిస్తోందని వారు మండిపడుతున్నారు. అక్రమ నిర్మాణాలను అడ్డుకోవడంలో అధికారులు కఠినంగా వ్యవహరించక పోతే, భవిష్యత్తులో కాలనీలు, రహదారులు,ప్రభుత్వ స్థలాలు కొంతమంది కబ్జాదారుల చేతులలోకి వెళ్లిపోతాయనే ఆందోళన ఉంది.ప్రజలు ఈ విషయంపై జిల్లా స్థాయి అధికారుల ఈ అక్రమ షెడ్ నిర్మాణాలపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

## శ్రీనిధి స్కూల్ ఆఫ్ ఎక్సలెన్సీలో బతుకమ్మ మరియు దసరా ఉత్సవాల కార్యక్రమం



**ప్రజా స్వేచ్ఛ శేరి లింగంపల్లి ప్రతినిధి**
కొండాపూర్ డివిజన్ శ్రీరాంనగర్ కాలనీ" బి, బ్లాక్ శ్రీనిధి స్కూల్ ఆఫ్ ఎక్సలెన్సీ పాఠశాలలో బతుకమ్మ పండుగ సంబరాలు ఎంతో వైభవంగా జరిపారు . దుర్గ నవరాత్రి ఉత్సవాలు నిర్వహించారు. ప్రిన్సిపాల్ సుధా మాట్లాడుతూ . విద్యార్థులతో ఆటపాటల తో నృత్యాలు చేస్తూ బతుకమ్మ పండుగ సంబరంగా జరుపుకున్నారు దుర్గామాత ప్రకృతి మాత రంగురంగుల చీరలు ధరించి కొలువుదీరినట్లుగా తొమ్మిది రకాల చీరలతో 9 ప్రతిమలను దుర్గామాత దేవి ల అలంకరించి తొమ్మిది రకాల ప్రసాదాలు నైవేధించి భక్తితో పూజించారు అన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు అధ్యాపకులు పాల్గొన్నారు

## తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలకు ప్రతీక బతుకమ్మ


త్రిమూర్తులు పొన్నాడ




**ప్రజా స్వేచ్ఛ శేరిలింగంపల్లి ప్రతినిధి**
విద్యా గ్రూప్ ఆఫ్ స్కూల్స్ ఆధ్వర్యంలో శనివారం రోజు బతుకమ్మ వేడుకలు ఆనందోత్సాహాల మధ్య అంజయ్యనగర్ మరియు కొల్లూరు బ్రాంచ్‌లలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, ఉపాధ్యాయులు సాంప్రదాయ దుస్తులతో, రంగురంగుల బతుకమ్మలతో పాల్గొని తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతిరూపంగా నిలిచారు. ఈ వేడుకలకు డైరెక్టర్ లయన్ డా. త్రిమూర్తులు పోన్నాడ హాజరై విద్యార్థులను సాంస్కృతిక విలువలతో పాటు విద్యలోనూ ప్రతిభ చూపాలని ప్రోత్సహించారు. అంజయ్యనగర్ బ్రాంచ్ నుండి ఇన్‌చార్జ్‌లు పద్మావతి, మధుస్మిత, కొల్లూరు బ్రాంచ్ అడ్మిన్లు సక్కు బాయి, సుబ్బారావు లు పాల్గొన్నారు. ఇలాంటి వేదికలు చిన్నారుల్లో ఐక్యత, సంప్రదాయం, సాంస్కృతిక పరిరక్షణ అనే సందేశాన్ని తెలియజేస్తాయనీ పాఠశాల యాజమాన్యం తెలిపింది. విద్యార్థులు, ఉపాధ్యాయురాళ్ళు రంగు రంగుల పూలు తెచ్చి అందంగా బతుకమ్మలు పేర్చి లయబద్ధంగా ఆడుతూ పాడుతూ అనంతరం నిమజ్జనం చేశారు.

## శరన్నవరాత్రి ఉత్సవాలకు ఏర్పాట్లు పూర్తి

ఏడుపాయల శ్రీ వనదుర్గ భవాని అమ్మవారి దేవస్థానం



**ప్రజా స్వేచ్ఛ మెదక్ జిల్లా ప్రతినిధి**
మెదక్ జిల్లా, పాపన్నపేట మండలానికి చెందిన ఏడుపాయల గ్రామంలో కొలువై ఉన్న శ్రీ వనదుర్గ భవాని అమ్మవారి దేవస్థానంలో శరన్నవరాత్రి ఉత్సవాలు ఘనంగా జరగనున్నాయి. సెప్టెంబర్ 22, 2025 నుండి అక్టోబర్ 2, 2025 వరకు ఉత్సవాలు నిర్వహించనున్నట్లు ఆలయ అధికారులు తెలిపారు. ఈ సందర్భంగా, జిల్లా కలెక్టర్ శ్రీ రాహుల్ రాజ్‌ను ఆలయ కార్యనిర్వాహణ అధికారి చంద్రశేఖర్ రెడ్డి, ఆలయ సిబ్బంది శ్రీనివాస్ మరియు ప్రధాన పూజారి శంకర్ పంతులు కలెక్టరేట్ కార్యాలయంలో కలిసి ఆహ్వానించారు. వేద మంత్రోచ్చారణల నడుమ కలెక్టర్‌కు అమ్మవారి ప్రసాదం అందజేసి, శు భాకాంక్షలు తెలిపారు.

## తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలకు అద్దం పట్టేలా రఘురామ ఉయ్యాలో బతుకమ్మ పాట



**ప్రజా స్వేచ్ఛ మెదక్ జిల్లా ప్రతినిధి**
సాంస్కృతిక సారధి కళాకారుడు మదన్‌ని కలెక్టర్ అభినందిస్తూ శనివారం కలెక్టరేట్ కార్యాలయంలో తెలంగాణ సాంస్కృతిక సారధి కళాకారుడు మదన్ రూపొందించిన బతుకమ్మ పాటను కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూతెలంగాణలో అందరికీ ఇష్టమైన పండుగ బతుకమ్మ అని తెలిపారు. బతుకమ్మ పాటల్లో తెలంగాణ భాష తియ్యదనం స్పష్టంగా కనిపిస్తుందని,ఇది చాలా అద్భుతంగా ఉంది అన్నారు. ఈ పాటకు రచన,గానం, దర్శకత్వం అన్ని మదన్ సొంతం అని,పాట తెలంగాణ సంస్కృతి,సంప్రదాయాలకు అద్దంగా ఉండిందని భావిస్తున్నట్లు చెప్పారు. లిరిక్స్,సింగర్,నటన,సంగీతం, కొరియోగ్రఫీ,డ్రోన్ షాట్స్ తదితర అంశాలు అందరూ పట్ల బాగా నిపుణులైనట్లు, అందరూ గొప్పగా పనిచేశారంటూ కలెక్టర్ అభినందనలు తెలిపారు.

## మహిళా శిశు అభివృద్ధియే లక్ష్యంగా పోషణ మాసం


**ప్రజా స్వేచ్ఛ వలిగొండ (ప్రతినిధి)**



సెప్టెంబర్ 17 నుండి అక్టోబర్ 16 వరకు జాతీయ పోషణ అభియాన్ కార్యక్రమాన్ని ప్రతి అంగన్వాడి సెంటర్ ఆధ్వర్యంలో విధిగా నిర్వహించాలని ఐసిడిఎస్ అంగన్వాడి టీచర్లకు సూచించడం జరిగింది. అందులో భాగంగా లోతుకుంట అంగన్వాడి కేంద్రం పరిధిలో ర్యాలీగా నిర్వహించిన జాతీయ పోషణ అభియాన్ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఐసిడిఎస్ సూపర్ వైజర్ బాలమణి హాజరై తదనంతరం ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మహిళలు, పిల్లలు,గర్భిణీ స్త్రీలు, బాలింతలు ఆరోగ్య విషయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి,పిల్లల ఎదుగుదలకు ఉపయోగపడే బలవర్ధకమైన ప్రోటీనులు తదితర పదార్థాల గురించి ర్యాలీలో పాల్గొన్న గ్రామ ప్రజలకు వివరించారు. బాలింతలు గర్భిణీలు పిల్లలు అంగన్వాడి,ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ద్వారా,అందిస్తున్న సేవలను ఉపయోగించుకొని, ఆరోగ్యకరమైన సమాజాన్ని నిర్మించుకోవాలని ఏఎన్ఎం శోభరాణి కోరారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం శోభారాణి,అంగన్వాడి టీచర్ రాచకొండ విజయ,ఆశా వర్కర్ ఐలపాక అరుణ,గ్రామ పెద్దలు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## బొంతపల్లి శ్రీ భద్రకాళి సమేత వీరభద్ర స్వామి దేవాలయ అభివృద్ధి పనులు

మంత్రి దామోదర్ రాజనర్సింహతో చర్చించిన కాట శ్రీనివాస్ గౌడ్



**ప్రజా స్వేచ్ఛ పటాన్ చేరు ప్రతినిధి**
గుమ్మడిదల మున్సిపాలిటీ పరిధిలోని బొంతపల్లి గ్రామంలో ఉన్న శ్రీ భద్రకాళి సమేత వీరభద్ర స్వామి దేవస్థానం అభివృద్ధి పనులపై పటాన్‌చెరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జి కాట శ్రీనివాస్ గౌడ్ మంత్రి దామోదర్ రాజనర్సింహ ని కలిశారు. దేవాలయ అభివృద్ధి పనులకు కావలసిన సదుపాయాలపై చర్చించి, తక్షణ చర్యలు తీసుకోవాలని మంత్రివర్యులను కోరారు ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ ప్రతాపరెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీకాంత్ రెడ్డి, గుమ్మడిదల మండల కాంగ్రెస్ అధ్యక్షుడు నర్సింగ్ రావు, జిన్నారం మండల కాంగ్రెస్ అధ్యక్షుడు వడ్డె కృష్ణ, మాజీ ఎంపీటీసీ గోవర్ధన్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ సోమేశ్వర స్వామి ని దర్శించుకున్న తడక జగదీశ్వర్ గుప్తా





**ప్రజా స్వేచ్ఛ పాలకుర్తి ప్రతినిధి**
పాలకుర్తి శ్రీ సోమేశ్వర స్వామి దర్శనం చేసుకున్న వైఎస్ఆర్సిపి సిద్దిపేట జిల్లా అధ్యక్షులు తడక జగదీశ్వర్ గుప్తా అనంతరం వేద పండితుల ఆశీర్వచనం స్వామివారి శేష వస్త్రం, ప్రసాదాలు తీసుకోవడం జరిగిందని ఈ సందర్భంగా గుప్తా మాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ పై తప్పుడు కేసులు పెట్టి,ప్రజా ప్రతినిధులను,కార్యకర్తలను ఇబ్బందులకు గురి చేస్తున్నా కూటమి ప్రభుత్వానికి రానున్న ఎన్నికల్లో ప్రజలు తగిన బుద్ధి చెప్తారని వైయస్ జగన్ కు కొండంత అండగా ఆ దేవదేవతలు ఉంటారని అన్నారు.

## ఆడపడుచులకు పెద్ద పండుగ బతుకమ్మ

రాగం నాగేందర్ యాదవ్



**ప్రజా స్వేచ్ఛ శేరిలింగంపల్లి ప్రతినిధి**
9 రోజులపాటు పూలనే దేవతలుగా ఆరాధించే గొప్ప సాంప్రదాయం మనదని కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ అన్నారు.పాఠశాలలకు ఆదివారం నుండి సెలవు రోజులు అవ్వడం వలన శేరిలింగంపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన బతుకమ్మ పండుగ వేడుకలో శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. విద్యార్థినులు తెచ్చిన తంగేడు, గునుగు, తామర, చామంతి, బంతి పూలతో తెలంగాణ సంస్కృతిని ఉట్టిపడేలా పేర్చిన బతుకమ్మను చూసి కార్పొరేటర్ అభినందించారు. పాఠశాల ఆవరణలో విద్యార్థినిలతో కలిసి బతుకమ్మ డీజే స్టెప్పులకు చప్పట్లు కొడుతూ విద్యార్థినిలతో ఆడి పాడి వారిలో జోష్ నింపారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ మాట్లాడుతూ... ప్రతి మనిషి జీవితానికి ప్రకృతితో విడదీయరాని అనుబంధం పెనవేసుకొని ఉంటుందని ప్రకృతి మనిషికి జీవంతో పాటు అహ్లాదాన్ని, ఆనందాన్నిస్తుందని అలాంటి ప్రాస్త్యం బతుకమ్మ పండుగకు ఉందని తెలిపారు. 9 రోజులు 9 రూపాల్లో బతుకమ్మను తయారుచేసి పాటలు పాడుతూ భక్తిశ్రద్ధలతో 'బతుకమ్మ' పండుగను తెలంగాణ వ్యాప్తంగా పిల్లాపెద్ద ప్రతిఒక్కరూ ఘనంగా జరుపుకుంటారని 9 రోజులపాటు పూలనే దేవతలుగా ఆరాధించే గొప్ప సంప్రదాయం మనదని వివరించారు. ఈ కార్యక్రమంలో శేరిలింగంపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు సుభాష్ చంద్రరెడ్డి, పి.ఆర్.టీ.యు టి.ఎస్ రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు శ్యామల మహేందర్ రెడ్డి, ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయులు బల్వంత్ రెడ్డి, పిఈటీ కేశవ రెడ్డి, ఉపాధ్యాయులు వీరేశం, ఆంజనేయులు, కర్ణ, లక్ష్మి, ఉదయకుమారి, దుర్గా భవాని మరియు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు, విద్యార్థి విద్యార్థినులు తదితరులు పాల్గొన్నారు.

## కాటేపల్లి ప్రాథమిక పాఠశాలలో ఘనంగా బతుకమ్మ పండగ



**ప్రజా స్వేచ్ఛ మోటకొండూర్ ప్రతినిధి**
మోటకొండూరు మండలం కాటేపల్లి గ్రామంలో గల ప్రాథమిక పాఠశాలలో శనివారం ఘనంగా బతుకమ్మ పండుగ ఉత్సవాలు నిర్వహించారు. ఇందులో భాగంగా పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు పి. మంజుల మాట్లాడుతూ తెలంగాణలో బతుకమ్మ పండుగకు చాలా ప్రజాదారణ ఉంది కావున విద్యార్థుల్లో మన రాష్ట్ర పండుగ అయినటువంటి బతుకమ్మ పండుగ ఆవశ్యకత తెలియపరిచే విధంగా ప్రాథమిక పాఠశాలలో బతుకమ్మ పండుగ జరిపించడం జరిగింది. దీంతో పిల్లల్లో పండుగ యొక్క ఆవశ్యకత, పండుగ జరుపుకునే విధానం నేర్చుకోవడం జరుగుతుంది అని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల విద్యార్థులు, ఉపాధ్యాయులు శంకర్, శాంతకుమారి, లావణ్య, నిరోశ మరియు విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## పలు కాలనీలలో పర్యటించిన కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్

స్థానిక అభివృద్ధి పనుల పరిశీలన

**ప్రజా స్వేచ్ఛ పటాన్ చేరు ప్రతినిధి**
పటాన్చెరు డివిజన్ పరిధిలోని పలు కాలనీలలో ఈరోజు ఉదయం పటాన్చెరు కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్ పర్యటించడం జరిగింది, ఈ సందర్భంగా కాలనీలలో జరుగుతున్న అభివృద్ధి పనులను సమీక్షించడం జరిగింది డివిజన్ పరిధిలోని జెపి కాలనీలో ఇటీవల ఏర్పాటు చేసిన నూతన విద్యుత్



స్తంభాలను విద్యుత్ శాఖ అధికారులు డి ఈ భాస్కరరావు ఏ ఈ జగదీష్, ఎలక్ట్రికల్ సిబ్బందితో కలిసి ఇన్స్పెక్షన్ చేయడం జరిగింది అనంతరం డివిజన్ పరిధిలోని శిశు మందిర్ కాలనీలో నూతనంగా నిర్మిస్తున్న సిసి రోడ్డు పనులను కార్పోరేటర్ పరిశీలించడం జరిగింది. ఈ సందర్భంగా నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ, సకాలంలో సిసి రోడ్డు పనులను పూర్తి చేయాలని కార్పొరేటర్ కాంట్రాక్టర్ ను ఆదేశించడం జరిగింది.

# బిజినెస్

# మళ్లీ పెరిగిన బంగారం ధర..

## జిఎస్‌టి శ్లాబుల తగ్గింపు.. ప్రభుత్వానికి పెద్ద నష్టమేమీ కాదు

పెరగనున్న వినియోగం

పన్ను వసూళ్లకు మద్దతు

క్రిసిల్ రిపోర్ట్

న్యూఢిల్లీ :




వస్తు సేవల పన్ను (జిఎస్‌టి) శ్లాబులను తగ్గించడం ద్వారా ప్రభుత్వానికి పెద్ద నష్టమేమి లేదని రేటింగ్ ఎజెన్సీ క్రిసిల్ పేర్కొంది. జిఎస్‌టి రేటు తగ్గింపు ప్రభుత్వ ఖజానాపై తక్కువ ప్రభావమే చూపనుందని విశ్లేషించింది. వినియోగాన్ని పెంచి, పన్ను ఆదాయాన్ని విస్తరించనుందని పేర్కొంది. జిఎస్‌టి శ్లాబులను 5, 18 శాతాలకు పరిమితం చేస్తూ జిఎస్‌టి కౌన్సిల్ సమావేశం ఇటీవల నిర్ణయం తీసుకున్న విషయం తెలిసిందే. కొత్త రేట్లు సెప్టెంబర్ 22 నుంచి అమల్లోకి రానున్నాయి. దీంతో ప్రభుత్వ ఖజానాకు రూ.48,000 నష్టం వాటిల్లనుందని.. అయినా కేంద్రం భరించడానికి సిద్దంగా ఉందని బిజెపి నేతలు పదేపదే ప్రకటనలు చేస్తోన్న విషయం తెలిసిందే. అయితే నూతన జిఎస్‌టి శ్లాబులతో పెద్ద నష్టమేమీ జరగదని ఇటీవల నిపుణులు, ఎజెన్సీలు పేర్కొనడం విశేషం.

"నూతన రేట్ల వల్ల స్వల్ప కాలంలో రూ.48,000 కోట్ల నష్టం జరగొచ్చని ప్రభుత్వం అంచనా వేసింది. గత ఆర్థిక సంవత్సరం 2024-25లో మొత్తం జిఎస్‌టి వసూళ్లు రూ.10.6 లక్షల కోట్లుగా ఉన్న నేపథ్యంలో ఆదాయ నష్టం పెద్దగా ఉండదు." అని క్రిసిల్ తన రిపోర్ట్‌లో పేర్కొంది. కొత్త శ్లాబులతో అనేక ఉత్పత్తులు, సేవల ధరలు తగ్గే అవకాశం ఉందని.. దీంతో పన్నులు విస్తరించడం ద్వారా మధ్యస్థ కాలంలో రాబడి పెరగనుందని క్రిసిల్ విశ్లేషించింది. జిఎస్‌టి నూతన శ్లాబులకు ముందు ఆదాయంలో 70-75 శాతం అత్యధిక భాగం 18 శాతం శ్లాబు నుంచే వచ్చేదని గుర్తు చేసింది. 12 శాతం శ్లాబులో కేవలం 5-6 శాతం మాత్రమే రాబడి ఉందని పేర్కొంది. 28 శాతం శ్లాబులో 13-15 శాతం పన్ను రాబడులు నమోదయ్యాయి.

బంగారం ధర రోజూ పెరుగుతూ సరికొత్త రికార్డులను నమోదు చేస్తోంది. భౌగోళిక రాజకీయ అనిశ్చితుల నేపథ్యంలో పెట్టుబడిదారులు సురక్షిత ఆస్తుల వైపు మొగ్గ చూపుతుండడంతో బంగారానికి డిమాండ్ పెరుగుతోంది  డాలర్‌తో పోల్చుకుంటే రూపాయి క్షీణిస్తుండడం కూడా బంగారం పెరుగుదలకు కారణంగా కనిపిస్తోంది. ఈ నేపథ్యంలో (సెప్టెంబర్ 20న) 24 క్యారెట్ల పది గ్రాముల బంగారం ధర 1, 11, 340కి చేరింది. 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ. రూ. 1, 02, 060కి చేరిందిఢిల్లీలో 24 క్యారెట్ల పసిడి రేటు 10 గ్రాములకు రూ. 1, 11, 490కి చేరుకోగా, 22 క్యారెట్ల గోల్డ్ ధర 10 గ్రాములకు రూ. 1, 02, 210కి చేరుకుంది. ఇక హైదరాబాద్, విజయవాడలో 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ. 1, 11, 340కి చేరుకోగా, 22 క్యారెట్ల 10 గ్రాముల గోల్డ్ రేటు రూ. 1, 02, 060కి చేరింది . వెండి ధరలు నిన్నటితో పోల్చుకుంటే కేజీకి వంద రూపాయల మేర పెరిగాయి. ఈ క్రమంలో దేశంలోని ప్రధాన నగరాల్లో ఉన్న బంగారం, వెండి రేట్లను ఇప్పుడు తెలుసుకుందాం



**దేశంలోని ప్రధాన నగరాల్లో బంగారం రేట్లు (10 గ్రాములకు) (24 క్యారెట్, 22 క్యారెట్)**

హైదరాబాద్‌లో రూ. 1, 11, 340, రూ. 1, 02, 060
విజయవాడలో రూ. 1, 11, 340, రూ. 1, 02, 060
ఢిల్లీలో రూ. 1, 11, 490, రూ. 1, 02, 210
ముంబైలో రూ. 1, 11, 340, రూ. 1, 02, 060
వడోదరలో రూ. 1, 11, 390, రూ. 1, 02, 110
కోల్‌కతాలో రూ. 1, 11, 340, రూ. 1, 02, 060
చెన్నైలో రూ. 1, 11, 340, రూ. 1, 02, 060
బెంగళూరులో రూ. 1, 11, 340, రూ. 1, 02, 060
కేరళలో రూ. 1, 11, 340, రూ. 1, 02, 060
పుణెలో రూ. 1, 11, 340, రూ. 1, 02, 060

ప్రధాన నగరాల్లో వెండి ధరలు (కేజీకి)

హైదరాబాద్‌లో రూ. 1, 43, 100
విజయవాడలో రూ. 1, 43, 100
ఢిల్లీలో రూ. 1, 33, 100
చెన్నైలో రూ. 1, 43, 100
కోల్‌కతాలో రూ. 1, 33, 100
కేరళలో రూ. 1, 43, 100
ముంబైలో రూ. 1, 33, 100
బెంగళూరులో రూ. 1, 33, 100
వడోదరలో రూ. 1, 33, 100
అహ్మదాబాద్‌లో రూ. 1, 33, 100

## 12 నెలల్లో సున్నా లాభం

### మార్కెట్లలో నిరాశపర్చిన రాబడి

ముంబయి

భారత స్టాక్ మార్కెట్లు ఇన్వెస్టర్లను తీవ్ర నిరాశకు గురి చేశాయి. గడిచిన ఏడాది కాలంలో రూపాయి లాభం లేకపోగా.. పైగా నష్టాలను చవి చూశారు. గడిచిన 12 నెలల్లో సెన్సెక్స్ నష్ట రాబడిని నమోదు చేసింది. ఇది ఇతర అంతర్జాతీయ మార్కెట్లతో పోల్చినప్పుడు పేలవమైన ప్రదర్శన, కేంద్ర ప్రభుత్వం ఆదాయపు




పన్ను సడలింపు, వడ్డీ రేట్ల తగ్గింపు, దేశీయ నిధుల ప్రవాహానికి తీసుకున్న అనుకూల విధానాలు మార్కెట్లను అలరించలేకపోయాయి. బలహీనమైన కార్పొరేట్ ఆదాయాలు, నిరంతర విదేశీ పోర్ట్‌ఫోలియో ఇన్వెస్టర్లు అమ్మకాలకు మొగ్గు చూపడం మార్కెట్ల నష్టాలకు ప్రధాన కారణమని నిపుణులు పేర్కొంటున్నారు. 2025లో ఇప్పటి వరకు రూ.1.4 లక్షల కోట్ల ఎఫ్ఐఐలు తరలిపోయాయి. డాలర్‌తో రూపాయి మారకం విలువ రికార్డ్ స్థాయిలో 88కి పైగా పడిపోవడం సూచీలను నిరుత్సాహపర్చింది. గతేడాది సెప్టెంబర్‌లో సెన్సెక్స్ ఓ దశలో రికార్డ్ స్థాయిలో 86వేల చేరువలో నమోదయ్యింది. సెషన్‌లో 82,626 వద్ద ముగిసింది. ఏడాదిలో దాదాపు 2.27 శాతం నష్టపోయింది.

## అందుకే ఆసియా కప్ ఛాన్స్ మిస్..
# త్వరలోనే టీ20 జట్టులోకి వస్తా..!

ఐపీఎల్‌లో మెరుపు సెంచరీ.. టెస్టుల్లో భీకర ఫామ్‌లో ఉన్న యశస్వీ జైస్వాల్  ఆసియా కప్ స్క్వాడ్‌లో మాత్రం చోటు దక్కలేదు. పవర్ హిట్టింగ్‌తో దంచికొట్టగల యశస్వీని పక్కన పెట్టేయడంపై విమర్శలు వెల్లువెత్తాయి. మెగా టోర్నీకోసం తనను తీసుకోకపోవడంపై ఇప్పటివరకూ నోరు మెదపని యశస్వీ తాజాగా స్పందించాడు. తన టైమ్ వస్తుందని.. అప్పుడు కచ్చితంగా టీ20 జట్టులో ఉంటానని ఈ చిచ్చరపిడుగు చెప్పాడు.నిరుడు టీ20 వరల్డ్ కప్ గెలుపొందిన తర్వాత సీనియర్లు విరాట్ కోహ్లీ, రోహిత్ శర్మ రిటైర్మెంట్ ప్రకటనతో యశస్వీకి మార్గం సుగమం అయిందని అనుకున్నారంతా. ఐపీఎల్‌లో రాజస్థాన్ రాయల్స్ ఓపెనర్‌గా చెలరేగి పోయిన అతడు అభిషేక్ శర్మకు జోడీగా ఆసియా కప్‌లో ఇన్నింగ్స్ ఆడుతాడని మాజీలు సైతం జోస్యం పలికారు. కానీ, అనూహ్యంగా శుభ్‌మన్ గిల్ పేరు




తెరపైకి రావడంతో యశస్వీకి దారులు మూసుకుపోయాయి.తనపై వేటు వేయడంపై ఈ యంగ్‌స్టర్ మాట్లాడుతూ.. 'స్క్వాడ్ ఎంపిక అనేది పూర్తిగా సెలెక్టర్ల పరిధిలోని విషయం. టీమ్ కాంబినేషన్ గురించి ఆలోచించి ఆటగాళ్లను ఎంపిక చేస్తారు. అందుకే నేను ఎక్కువగా ఆలోచించను. నా పని నేను చేసుకుంటూ వెళ్తాను. ప్రస్తుతానికి నా ఆటపైనే దృష్టి పెడుతూ మెరుగవ్వడానికి ప్రయత్నిస్తాను' అని యశస్వీ వెల్లడించాడు.టీ20 సంచలనంగా పేరొందిన ఈ లెఫ్ట్ హ్యాండర్ 23 మ్యాచుల్లో164.31 స్ట్రయిక్ రేటుతో 723 పరుగులు సాధించాడు. ఇందులో ఐదు హాఫ్ సెంచరీలు, ఒక శతకం ఉన్నాయి. వచ్చే ఏడాది టీ20 వరల్డ్ కప్‌లో ఆడడమే లక్ష్యంగా పెట్టుకున్న యశస్వీ కల నిజం అవుతుందా? లేదా? మరికొన్ని రోజుల్లో తెలియనుంది.

# స్పోర్ట్స్

## ఆదివారం ఇండోపాక్ మ్యాచ్..

### మరోసారి మ్యాచ్ రిఫరీగా ఆండీ పైక్రాఫ్ట్ !




దుబాయ్

ఆసియాకప్‌లో సూపర్ ఫోర్‌లో భాగంగా సెప్టెంబర్ 21వ తేదీన భారత్, పాక్ జట్లు తలపడనున్నాయి. ఆదివారం జరిగే ఆ మ్యాచ్‌కు కూడా రిఫరీగా ఆండీ పైక్రాఫ్ట్ ను నియమించారు. ఎలైట్ ప్యానెల్ లో ఉన్న పైక్రాఫ్ట్ నే .. ఇండోపాక్ మ్యాచ్‌కు రిఫరీగా ఎంపిక చేసినట్లు అధికార వర్గాల ద్వారా తెలుస్తోంది. వాస్తవానికి ఆదివారం మ్యాచ్‌కు చెందిన మ్యాచ్ అఫీషియల్స్ పేర్లను ఇంకా పబ్లిక్‌గా ప్రకటించలేదు. ఈ టోర్నీలో విండీస్ మాజీ ప్లేయర్ రిచీ రిచర్డ్‌సన్ కూడా మ్యాచ్ రిఫరీగా ఉన్నారు. గత ఆదివారం ఇండో, పాక్ మ్యాచ్‌లో షేక్‌హ్యాండ్ వివాదం చెలరేగడంతో పైక్రాఫ్ట్‌ను టోర్నీ నుంచి తొలగించాలని పాకిస్థాన్ నిరసన వ్యక్తం చేసిన విషయం తెలిసిందే. టాస్ సమయంలో, మ్యాచ్ గెలిచిన తర్వాత పాక్ క్రికెటర్లకు భారత ఆటగాళ్లు షేక్ హ్యాండ్ ఇవ్వలేదు. దీంతో మ్యాచ్ రిఫరీ పైక్రాఫ్ట్‌పై ఐసీసీకి పీసీబీ ఫిర్యాదు చేసింది. ఐసీసీకి రెండు సార్లు పాక్ క్రికెట్ బోర్డు లేఖ కూడా రాసింది. తాము ఆడే మ్యాచ్‌ల నుంచి పైక్రాఫ్ట్‌ను తొలగించాలని కూడా డిమాండ్ చేసింది. అయితే ఆ రెండు డిమాండ్లను ఐసీసీ తిరస్కరించింది. ఎలైట్ ప్యానెల్ రిఫరీలకు అండగా ఐసీసీ నిలిచింది.పైక్రాఫ్ట్ విషయంలో పాకిస్థాన్ అసంతృప్తితో ఉన్నా.. ఐసీసీ మాత్రం ఆ ఎలైట్ ప్యానెల్ అంపైర్‌ను తొలగించేందుకు సుముఖంగా లేదు. దీంతో రెండోసారి కూడా ఆయనే రిఫరీగా చేసే అవకాశాలు ఉన్నాయి. పెహల్గామ్ ఉగ్రదాడిని ఖండిస్తూ పాక్ ప్లేయర్లకు భారత క్రికెటర్లు షేక్ హ్యాండ్ ఇవ్వలేదు.

## టీమిండియా అంటే భయం..
# మోటివేషనల్ స్పీకర్ సాయం కోరిన పాక్..!

ఆసియా కప్ లీగ్ దశలో ఎదరుపడిన భారత్, పాకిస్థాన్  సూపర్ 4లోనూ తలపడనున్నాయి. ఆదివారం దుబాయ్ వేదికగా దాయాదుల మధ్య మరోసారి బిగ్ ఫైట్ జరుగనుంది. అయితే.. పాక్ జట్టుకు టీమిండియా ఫోబియా పట్టుకుంది. ఇదివరకే భారీ తేడాతో సూర్యకుమార్ యాదవ్ సేన చేతిలో ఓడడంతో మళ్లీ సల్మాన్ అఘా బృందాన్ని ఓటమి భయం వెంటాడుతోంది. దాంతో.. ఆనవాయితీ ప్రకారం మ్యాచ్‌కు ముందు రోజు జరిగే మీడియా సమావేశాన్ని పాక్ బాయ్‌కాట్ చేసింది. అంతేకాదు.. టీమిండియాను ఎదుర్కొనేందుకు తగిన మానసిక సన్నద్ధత కోసం ఆ జట్టు మోటివేషనల్ స్పీకర్  సాయం కోరింది.లీగ్ దశలో భారత బౌలర్ల విజృంభణతో పాక్ జట్టు 127 రన్స్‌కే పరిమితమైంది. స్వల్ప లక్ష్యాన్ని అలవోకగా ఛేదించిన టీమిండియా 7 వికెట్ల తేడాతో జయభేరి మోగించింది. ఇప్పుడు సూపర్ 4 మ్యాచ్‌లోనూ చిరకాల ప్రత్యర్థిని చిత్తు చేయాలని




భారత జట్టు పట్టుదలతో ఉంది. ఈ నేపథ్యంలో కనీస పోరాటం చేయడానికి పాక్ సన్నద్ధమవుతోంది. అందుకే.. మానసికంగా ధైర్యం, స్ఫూర్తినింపే మాటలు చెప్పే మోటివేషనల్ స్పీకర్ డాక్టర్ రహీమ్‌ను నియమించుకుంది.పాక్ క్రికెటర్లలో రహీం ఆత్మవిశ్వాసాన్ని నూరిపోయనున్నాడు. అయినా సరే అనిశ్చితికి మారుపేరైన దాయది జట్టు ఎప్పుడు ఎలా ఆడుతుందో చెప్పలేం. ముఖ్యంగా ఒత్తిడిని ఏమాత్రం తట్టుకోలేని పాక్ సూపర్ 4లోనూ చేతులెత్తేస్తుందా? చివరి వరకూ పోరాడుతుందా? అనేది అందరిలో ఆసక్తి రేపుతోంది.



# అభిమానులను సర్‌ప్రైజ్ చేయాలనుకుంటున్నా..

## క్యూరియాసిటీ పెంచుతున్న తమన్నా కామెంట్స్

తెలుగు, హిందీతోపాటు వివిధ భాషల్లో సూపర్ ఫ్యాన్ బేస్ సంపాదించుకుంది తమన్నా భాటియా. బాహుబలి సినిమాతో పాన్ ఇండియా స్థాయిలో స్టార్ డమ్ అందుకున్న ఈ భామ ఇండియన్ ఫిలిం ఇండస్ట్రీలో ఉన్న మోస్ట్ పాపులర్ నటీమణుల్లో టాప్‌లో ఉంటుందని ప్రత్యేకించి చెప్పనవసరం లేదు. సినిమా సినిమాకు గ్లామర్ డోస్ పెంచుతూ.. కొత్త హీరోయిన్లకు గట్టిపోటీనిస్తూ టాక్ ఆఫ్ ది టౌన్‌గా నిలుస్తుంది.నెట్టింట సూపర్ క్రేజ్ ఉన్న ఈ ముద్దుగుమ్మ తన బరువుకు సంబంధించి ట్రోల్స్ బారిన పడింది. అయితే ఆ ట్రోల్స్‌కు ఏమాత్రం స్పందించకుండా సైలెన్స్‌ను మెయింటైన్ చేస్తూ వస్తోంది తమన్నా. కానీ తనపై వస్తున్న ట్రోల్స్‌ను మనసులో పెట్టుకొని క్రమం తప్పకుండా వర్కవుట్స్ చేయడమే కాకుండా కఠినమైన ఫిట్‌నెస్ మంత్రను ఫాలో అవుతూ మళ్లీ మునుపటి లుక్‌లోకి మారిపోయింది.ఓ ఇంటర్వ్యూలో తమన్నా మాట్లాడుతూ.. తాను మరింత సన్నగా మారాలని లక్ష్యంగా పెట్టుకున్నానని చెప్పింది. మరింత నాజూకుగా, స్లిమ్‌గా తయారై రాబోయే సినిమాల్లో అభిమానులను సర్‌ప్రైజ్ చేయాలని ప్లాన్ చేసుకున్నట్టు చెప్పింది. మొత్తానికి మిల్కీ బ్యూటీ మళ్లీ పాత రోజులను గుర్తు తెచ్చేలా సిల్వర్ స్క్రీన్‌పై మ్యాజిక్ చేయబోతుందని తాజా కామెంట్స్ క్లారిటీ ఇచ్చేస్తున్నాయి.తమన్నా చివరగా ప్రైమ్ వీడియో సిరీస్ తో ప్రేక్షకులను పలుకరించింది. తమన్నా ట్రాన్స్‌ఫార్మేషన్ ఇప్పటికే సూపర్ క్రియేట్ చేస్తుండగా.. సిల్వర్ స్క్రీన్‌పై తమన్నా కొత్త లుక్ చూసేందుకు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు.



# టాలీవుడ్ కల్ట్ క్లాసిక్.. ‘శివ’ రీ రిలీజ్ ఎప్పుడంటే..!

తెలుగు సినీ చరిత్రలో వచ్చిన కల్ట్ క్లాసిక్ చిత్రాలలో శివ ఒకటి. ఈ సినిమా ఇటీవలే 35 ఏండ్లు పూర్తి చేసుకుంది. నాగార్జున హీరోగా రామ్‌గోపాల్‌వర్మ దర్శకత్వంలో రూపొందిన ఈ చిత్రం అప్పటివరకు ఉన్న సినిమా జానర్‌లను సమూలంగా మార్చివేసి ఫిల్మ్ మేకింగ్‌లో కొత్త పంథాకు బాటలు వేసింది. అయితే ఈ సూపర్ హిట్ క్లాసిక్‌ను రీ రిలీజ్ చేయబోతున్నట్లు మేకర్స్ ప్రకటించిన విషయం తెలిసిందే. తాజాగా ఈ మూవీ రీ రిలీజ్ తేదీని చిత్రబృందం ప్రకటించింది. ఈ సినిమాను నవంబర్ 14న 4కే వెర్షన్‌లో రీ రిలీజ్ చేయబోతున్నట్లు ప్రకటించింది.

# అందాలతో గత్తరలేపుతున్న బాలయ్య బ్యూటీ..

## ప్రగ్య ఫోటోలు అదుర్స్

అందం, అభినయం ఉన్న అవకాశాలు లేక ఎదురుచూస్తున్న భామల్లో ఈ ముద్దుగుమ్మ ఒకరు. ఈ చిన్నదాని గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. తన నటనతోనే కాదు గ్లామర్ తోనూ ప్రేక్షకులను ఆకట్టుకొని ప్రేక్షకులను మెప్పించింది ఈ బ్యూటీ. స్టార్ హీరోల సినిమాల్లో ఛాన్స్ లు అందికుంటున్నా భామ ప్రగ్య.డేగ అనే సినిమాతో ఈ ముద్దుగుమ్మ ఇండస్ట్రీకి పరిచయం అయ్యింది. తమిళం, తెలుగుతో పాటు హిందీలో కూడా తెరంగేట్రం చేసింది ఈ బ్యూటీ. మిర్చి లాంటి కుర్రాడు సినిమాతో తెలుగు సినీరంగంలోకి అడుగుపెట్టింది. తరువాత క్రిష్ దర్శకత్వంలో వచ్చిన కంచె సినిమాలో నటించింది. కంచె సినిమాలో తన నటనతో ప్రేక్షకులను ఆకట్టుకుంది.ఈ సినిమాతో విమర్శకుల ప్రశంసలు అందుకుంది. ఆతర్వాత వరుసగా సినిమాలు చేసినా కూడా అంతగా పాపులర్ అవ్వలేకపోయింది. సినిమాలతో పాటు చాలా యాడ్స్ లోనూ నటించింది. ఇక ఈ ముద్దుగుమ్మ అఖండ సినిమాతో ప్రేక్షకులను ఆకట్టుకుంది.సోషల్ మీడియాలో ప్రగ్యా జైస్వాల్ షేర్ చేసే ఫోటోలకు మంచి క్రేజ్ ఉంది. ఇదిలా ఉంటే మొన్నామధ్య ప్రగ్యా జైస్వాల్ చేసిన కామెంట్స్ ఇప్పుడు సోషల్ మీడియాలో తెగ వైరల్ అవుతున్నాయి. ఓ స్టార్ క్రికెటర్ తో డేటింగ్ చేయాలని ఉంది అంటూ చెప్పుకొచ్చింది ఈ ముద్దుగుమ్మ.శుభ్‌మాన్‌తో డేటింగ్ చేయాలనుకుంటున్నట్లు ప్రగ్యా జైస్వాల్ చెప్పుకొచ్చింది. గతంలో సచిన్ టెండూల్కర్ కూతురు సారాతో శుభ్‌మన్ డేటింగ్ చేస్తున్నాడని గతంలో వార్తలు వచ్చాయి. ఈ జంట తరచూ మీడియా కంట పడుతూనే ఉన్నారు. ఇక ఇప్పుడు ప్రగ్యా జైస్వాల్ చేసిన కామెంట్స్ ఇప్పుడు సోషల్ మీడియాలో తెగ చక్కర్లు కొడుతున్నాయి.





హాట్ అందాలతో చెలరేగుతున్న నబా నటేష్




# ‘ఇట్లు మీ ఎదవ’ టైటిల్ గ్లింప్స్‌ను విడుదల చేసిన బుచ్చిబాబు సానా

దర్శకుడు త్రినాథ్ కఠారి దర్శకత్వంలో ప్రముఖ నిర్మాణ సంస్థ సంజీవని ప్రొడక్షన్స్ నిర్మిస్తున్న యూత్‌ఫుల్ ఎంటర్‌టైనర్ ‘ఇట్లు మీ ఎదవ’. ఈ సినిమా టైటిల్ గ్లింప్స్‌ను ప్రముఖ డైరెక్టర్ బుచ్చిబాబు సానా విడుదల చేశారు. ఈ సందర్భంగా సినిమా విజయవంతం అవ్వాలని చిత్రబృందానికి ఆయన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం సానా మాట్లాడుతూ “ఈ గ్లింప్స్ చూస్తుంటే చాలా ఆసక్తిగా ఫన్నీగా అనిపించింది. చిన్నప్పటి నుంచి జీవితంలో సెటిల్ అయ్యే వరకు ప్రతి అబ్బాయిని ఎవరైనా ఏదో ఒక సందర్భంలో ‘ఎదవ’ అని పిలుస్తూనే ఉంటారు. ఈ టైటిల్ చాలా కొత్తగా, యూత్‌ఫుల్‌గా ఉంది. త్రినాథ్ కఠారి ఈ చిత్రాన్ని చాలా చక్కగా తెరకెక్కించారు. ఈ చిత్రం తప్పకుండా యువ ప్రేక్షకులను ఆకట్టుకుంటుంది. ‘ఇట్లు మీ ఎదవ’ చిత్ర యూనిట్‌కి నా తరపున ఆల్ ది బెస్ట్” అని అన్నారు. ఈ కార్యక్రమంలో నిర్మాత బళ్లారి శంకర్, హీరోయిన్ సాహితీ అవాంచ, నటులు తనికెళ్ళ భరణి, గోపరాజు రమణతో పాటు చిత్ర బృందం పాల్గొంది.ఈ చిత్రానికి కథ, దర్శకత్వం, హీరోగా త్రినాథ్ కఠారి వ్యవహరిస్తున్నారు. మన తెలుగు అమ్మాయి సాహితీ అవాంచ హీరోయిన్‌గా నటిస్తున్నారు. ‘వెయ్యేళ్ళు ధర్మంగా వర్ధిల్లు’ అనేది ఈ చిత్రానికి ట్యాగ్ లైన్. తనికెళ్ల భరణి, గోపరాజు రమణ, దేవీ ప్రసాద్, మధుమణి, సురభి ప్రభావతి, తాగుబోతు రమేష్ వంటి ప్రముఖ నటీనటులు కీలక పాత్రలు పోషిస్తున్నారు. ఈ చిత్రానికి ప్రముఖ సంగీత దర్శకులు ఆర్.పి. పట్నాయక్ సంగీతం అందించారు. ఇటీవల నాలుగు అంతర్జాతీయ పురస్కారాలు పొందిన జగదీష్ చీకటి సినిమాటోగ్రాఫర్‌గా, ఉద్ధవ్ ఎస్.బి ఎడిటర్‌గా పని చేస్తున్నారు. ఇప్పటికే షూటింగ్ పూర్తి చేసుకున్న ఈ చిత్రం త్వరలోనే ప్రేక్షకుల ముందుకు రానుంది.

Printed published and woned by Tarigolpula Lakshmi, mahender ,printers karshak Art Printers, Hyderabad and published by office 2-6-376, Jaipuri colony,Nogole village,Uppal mandal, district Ranga Reddy,Post GSI,500068-Telangana RNI NO.APTEL/2012/46853 . Email ID : Prajaswecha@gmail.com, website, www.Prajaswecha.com cell 9381910611, 79892 89492